
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 24, ఆగష్టు 2024 16 పేజీలు

# భూ సేకరణ ప్రతిపాదనలను పంపించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూములకై వెంటనే భూసేకరణ ప్రతిపాదనలను పంపించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణపై నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలో చేపట్టనున్న లిఫ్ట్

16లో...

# నీటి నాణ్యతపై సర్వే

- నీటి పరీక్షలకు నమూనాల సేకరణ పూర్తి
- యాప్‌లో నమోదు చేసిన వివరాలు
- గోప్యంగా ఉంచిన సర్వే అంశాలు
- ప్రయోగశాలలకు పంపిన నీటి నమూనా

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

గత ప్రభుత్వము మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన గ్రామాలకు గోదావరి జలాలను రప్పించి తాగునీటి సమస్య నివారణకు పథకాన్ని అమలు చేసింది. గ్రామాల్లో పైప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి ట్యాంకులను నిర్మించింది. ఓవర్ హెడ్ టట్యాంకులను నింపి పైప్ లైన్ ద్వారా నీటిని ఇళ్లకు సరఫరా చేసేందుకు గత ప్రభుత్వం చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రధాన వీధుల్లో కూడా మంచినీటి టాపులను ఏర్పాటు చేశారు. ఇళ్లలో టాపులను ఏర్పాటు చేసి నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. గత ప్రభు త్వము ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీరు సరఫరా విషయంలో సందేహాలు వ్యక్తమయ్యాయి. భగీరథ నీరు సురక్షిత మా అనే సందేహాలు ప్రజల నుండి వ్యక్త మయ్యాయి. భగీరథ నీరు కలుషితమవుతుందని ఆరోపణలు కూడా వినిపించాయి. ఎంతోమంది మిషన్ భగీరథ నీరు తాగేందుకు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. బోర్ల నుండి ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ అనుమానాలు రావడంతో నీటి నాణ్యతపై కేంద్ర ప్రభుత్వం

వివరాలు 9 లో..



# ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సూచనలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. శుఉక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువ కులు, పాత్రికేయులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించారు. నూతన రెవెన్యూ చట్టం –

2లో...





# విధుల్లో చేరని నోడల్ అధికారులు

- విసుకుపోతున్న అన్నదాతలు
- దరఖాస్తుల స్వీకరణకే పరిమితం అవుతున్న అధికారులు
- పాస్‌వర్డ్, లాగిన్‌లు ఇవ్వని ఉన్నతాధికారులు
- రైతు వేదికల చుట్టు తప్పని ప్రదక్షిణలు
- గుడ్లు అప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం

2 లో..

*భువనగిరి ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పచ్చజెండా ఊపిన రుణమాఫీ పథకం సమస్యల సుడిగుండం నడుమ కొట్టుమిట్టాడుతుంది. ఏ రైతుకు ఎందుకు రుణమాఫీ కాలేదో స్పష్టతనిచ్చే నాథుడే కరువయ్యారు. ఇటీవల సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో రుణమాఫీ పథకంలో అర్హులై ఉండి చోట్టు దక్కని బాధిత రైతులు కుటుంబాలకు న్యాయం చేకూర్చేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నోడల్ అధికారుల వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నాటికి సైతం జిల్లాలో కొన్ని మండలాలలో నియమించబడ్డ నోడల్ అధికారులు విధుల్లో చేరకపోవడంతో వ్యవసాయ రైతాంగం విసుగుపోతున్న సంఘటనలు లేకపోలేదు. ఇది ఇలా ఉండగా గత నెల రోజులుగా రైతుల నుంచి రుణమాఫీ పథకంపై గ్రీవెన్స్ దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. ఫలితంగా రుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందాల్సిన వ్యవసాయా రైతాంగం రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు



# ఆయిల్ ఫామ్‌తో అధిక రాబడి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



*నాగారం 23 ప్రభాతవార్త*

ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసినట్లయితే రైతులు అధిక రాబడి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కమటం జయమ్మ పిలిప్స్ నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమంను

16 లో..

# విధుల్లో చేరని నోడల్ అధికారులు

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారే తప్ప ప్రయోజనం లేకుండా పోయింది. జిల్లా పరిధిలో సుమారుగా 1300 పైచిలుకు దరఖాస్తులు రైతులు నుంచి వ్యవసాయ శాఖ స్వీకరించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పచ్చ జెండా ఊపిన రుణమాఫీ పథకంపై సాంకేతిక సమస్యలు తోడు అవడంతో గ్రామీణ ప్రాంతాలలోని అనేక మంది రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు. ఫలితంగా బాధిత రైతు కుటుంబాలు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 92 క్లస్టర్ల చుట్టూ అన్నదాతలు రుణమాఫీ పథకంపై ప్రయోజనం చేకూర్చాలని, ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోవడంతో అటు వ్యవసాయ అధికారుల చుట్టూ, ఇటు బ్యాంకర్ల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి నెలకొన్నా కనుకరించే నాధుడే కరువయ్యారు. జిల్లా పరిధిలోని గుండాల మండలంలో పనిచేసే వ్యవసాయ అధికారి ఇటీవల జరిగిన బదిలీలలో ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ ప్రత్యామ్నాయ అధికారిని నియమించేందుకు జిల్లా ఉన్నతాధికారులు మొగ్గు చూపకపోవడం పట్ల అన్నదాతల నుండి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని 421 గ్రామపంచాయతీల పరిధిలో గల సుమారుగా 67,049 రైతులకు గాను రూ.538.89 కోట్లలను రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులను జమ చేసినట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. కొర్రీల నడుమ కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాల్సిన ఉన్నత అధికార యంత్రాంగం చేతులెత్తేస్తుండే తప్ప వారికి శాశ్వత పరిష్కార మార్గం చూపడం లేదని జిల్లాలో వ్యవసాయ రైతాంగం నుంచి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హులై ఉండి రుణమాఫీ జాబితాలో చోటు దక్కని రైతులందరిని ప్రయోజనం చేకూరేలా క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసి సమస్య పరిష్కారానికి మండల స్థాయిలో నియమించబడ్డ నోడల్ అధికారులకు పాస్‌వర్డ్, లాగింగ్ వసతులను కల్పించి చెప్పులు అరిగేలా తిరుగుతున్న బక్కచిక్కిన బక్కరైతుల గోడు పరిష్కరించేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సూచనలు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

– 2024 బిల్లు అంశాలు, తీసుకురావడంతో ప్రభుత్వ ఉద్దేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలని ఉద్దేశంతో ముసాయిదా బిల్లుపై మేధావులు, విద్యావేత్తలు, రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, సూర్యాపేట బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తమ సూచనలు అందజేయాలని కోరారు. రైతులు మాట్లాడుతూ.. చట్ట మార్పు చేసేటప్పుడు భూ సర్వే నిర్వహించాలని, భూమిపై ఉన్న రైతులు మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. ఇంకా ఈ సమావేశానికి రానివారు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే ఆన్లైన్ వెబ్సైట్‌లోనూ అప్లోడ్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, బార్




అసోసియేషన్ సభ్యులు సోమేష్, తహసిల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, రిటైర్డ్ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులుగా రమాదేవి బాధ్యతలు స్వీకరణ

తుంగతుర్తి, ఆగష్టు 23 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సహాయ వ్యవసాయ సంచాలకులుగా రమాదేవి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో రంగారెడ్డి జిల్లా చేవేళ్ల వ్యవసాయ సహాయ సంచాలకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏడీఏ జగ్గు నాయక్ మహబూబ్‌నగర్ కొల్లాపూర్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయపరమైన సమస్యలు ఉన్నట్లయితే ఎప్పటికప్పుడూ పరిష్కరించి సమయపాలన పాటించి అందుబాటులో ఉంటానని తెలిపారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం స్థాని క జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రజాస్వామ్యం మూలాధానం అనే అంశంపై వ్యాసరచన పోటీ, బాల బాలికలు ఇరువురు సమానమే వారిని సమానంగా చూడాలని అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వీరబాబు, రషీద్, జానయ్య, రాఘవరెడ్డి, శ్రీనివాస్,. సైదా, కోటి తదితరులు పాల్గొన్నారు.




## మఠంపల్లి వాసికి తెలంగాణ కాంగ్రెస్ కమిటి లీగల్ సెల్ కన్వీనర్‌గా అవకాశం

మఠంపల్లి ఆగష్టు 23 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి లీగల్ సెల్ కన్వీనర్‌గా, హ్యూమన్ రైట్స్ ఆర్టీఐగా మఠంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కందె వెంకటేశ్వరరావును నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ శుక్రవారం నియామక ప త్రాన్ని అందజేశారు. తన నియామకం పట్ల సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కందె వెంకటేశ్వర్లు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 23 ప్రభాతవార్త



పవిత్ర శ్రావణమాసం 3వ శు క్రవారం బూరుగడ్డ శ్రీఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగో పాలస్వామి దేవస్థానంలో ఉదయం గోపూజ కార్యక్రమం నిర్వహించారు. గో పూజ కార్య క్రమంలో భక్తులు మంగళగిరి చలమాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులు, కటకం ప్రవీణ్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ప్రదీప్‌శర్మ, యరగాని గోపాలం దంపతులు, గు వ్వల అయోధ్య దంపతులు, శీలం నరేష్ దంపతులు,. సత్యనారాయణ, సైదులు, నరేందర్, సురేష్, ఉషారాణి, సౌజన్య, సుప్రజ, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.

## నూతన నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు

తుంగతుర్తి,ఆగష్టు 23 ప్రభాతవార్త:



పట్టణ కేంద్రంలో ఉన్నటు వంటి పోలీస్‌స్టేషన్‌లో నూతన భవన నిర్మాణం చేపడు తుండగా అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు డీఎస్పీ రవిలు నూతన భవనాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ పాత భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన పనులను త్వరగా పూర్తి చేయాలని సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ ఏడుకొండలుకి సూచించారు. నిర్మాణానికి ఉన్నటు వంటి వనరులను ఉపయోగించుకొని తక్కువ సమయంలోనే పనులను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హోంగార్డులు ఉన్నట్లు తెలిపారు.

## వాహనదారులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

పెద్దపూర, ఆగష్టు 23 ప్రభాతవార్త:

మండలంలోని పోతునూరు వద్ద ఉన్న టోల్‌ప్లాజా వద్ద ప్రతి రోజు ట్రాన్స్‌జెండర్ వచ్చి పోయే వాహనాలను ఆపి డబ్బుల వసూళ్ల చేస్తున్నారు. రూ.50 నుంచి రూ.100 ఇస్తేనే తీసుకుంటాం లేకపోతే బూతులు తిడుతున్నారు. దీంతో వాహనదారులు కొంతమంది మీడియాను కలిశారు. దీంతో ఎస్ఐ వీరబాబు వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి మరొకసారి ఈ విధంగా వాహనాలను అడ్డగించి ఇబ్బందులకు గురి చేస్తూ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

-సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ ద్రోణాచార్యులు

ప్రభాతవార్త, సూర్యాపేట:



పాఠశాల విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా వండిన ఆహారం మాత్రమే అందించాలని సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ ద్రోణాచార్యులు అన్నారు. శుక్రవారం కమిషనర్, సివిల్ సప్లై, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతతో కలిసి పట్టణంలోని జిల్లా పరిషత్, బాలుర ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్నం భోజన పథకం, బియ్యం నాణ్యత సరిగా ఉన్నదా, లేదా స్కూల్స్, హాస్టల్లో బియ్యాన్ని పద్ధతి ప్రకారం భద్రపరచాలని ఆదేశించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలను తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ తనిఖీ చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ద్రోణాచార్యులు, అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, డిఎస్ఓ రాజేశ్వర్, సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ సభ్యులు, ఇంఛార్జ్ హెడ్మాస్టర్ సునీత, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మొదటి దినోత్సవం

కొండమల్లేపల్లి, ఆగష్టు 23 ప్రభాతవార్త:



జాతీయ అంతరిక్ష మొదటి దినోత్స వం సందర్భంగా జడ్పీహె చ్ఎస్ కొండ మల్లేపల్లిలో వివిధ కార్యక్ర మాలు నిర్వ హించడం జరిగింది. అంతరిక్షంలో భారత దేశం సాధించిన ప్రగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతరిక్షంలో భారతదేశం సాధించిన ప్రగతి గురించి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. నిత్యజీవితంలో సైన్స్ అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారుల అరెస్ట్: రిమాండ్

–వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, అగస్టు 23 ప్రభాతవార్త*



పేదలతో పాటు పలు రేషన్ దుకాణాల నుండి పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి విక్రయిస్తున్న ముఠాను శుక్రవారంమిర్యాలగూడ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో శుక్రవారం డిఎస్పి రాజశేఖర్‌రాజుతెలిపిన వివరాల ప్రకారం..ధనావత్ నరేందర్, రమావత్ శ్రీను, దీరావత్ సోని, వెంకటేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రావు, బీర్ల వెంకట్‌రెడ్డి, పోతుగంటిశ్రీనివాస్, పంపాటి శ్రీనివాస్, కొమ్మన పట్టాబి రామయ్యలు ముఠాగా ఏర్పడ్డారు. వీరు కొంతమంది ఏజెంట్ల ద్వారా రేషన్ లబ్బిదారులు రేషన్ డీలర్ల నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు.అట్టి బియ్యాన్ని పాలిస్ పెట్టి నూకలుగా మార్చి పలు ట్రేడింగ్ కంపెనీల పేపర్లతో ప్యాకెట్‌లుగా మార్చి హైద్రాబాద్‌లో అమ్ముతున్నారు. ఈనెల 12న మిర్యాలగూడ మండలం జంకుతండాలోని శ్రీ లక్ష్మి మినీప్యాడి రైస్ మిల్ల వద్ద రెండు వాహనాల్లో పిడిఎస్ బియ్యం ఉన్నట్లు అందిన సమాచారంమేరకు తనిఖీ చేయగా 391 బస్తాలలో సుమారు 200క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం దందాలో పైన పేర్కొన్న 9మంది నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నూకల వ్యాపారం పేరిట ట్రేడ్ లైసెన్స్ కలిగి రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారి లైసెన్స్‌లను రద్దుపరిచేందుకు సివిల్‌సప్లయ్‌శాఖకు లేఖ రాయనున్నట్లు డిఎస్పి తెలిపారు.ఈ సమావేశంలో రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ నరేష కుమార్, కానిస్టేబుళ్లు హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు,దస్రూ, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, సైదయ్య, మహేష్,సైదానాయక్, వెంక టేశ్వర్లు, సిబ్బంది బంటు రమణ, జానీ, మురళీ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



మాసాయిపేట గ్రామానికి చెందిన బత్తి అంజిరెడ్డి కుమారుడు బొమ్మలరామారంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బివిఎన్ రెడ్డి భూపాల్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అతని కుమారుడికి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్‌లోని ఐఐటీ క్యాంపస్‌లో సీటు రావడంతో అతన్ని వదిలి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోసుమార్టంకు తరలించి జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొడుకు మరణం జీర్ణించుకోలేక తల్లి మృతి

–బేగంపేటలో కలచివేసిన హృధయ విచారక సంఘటన

–మృతుల కుటుంబాలకు జెల్ల పరమేష్ గౌడ్ యువసేన సాయం, ఓదార్పు





**రాజాపేట ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కన్న కొడుకు మరణ వార్త తట్టుకోలేని తల్లి తనువు చాలించిన మృదయ విదారక సంఘటన రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో నెలకొంది. శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పెద్దోళ్ల శ్రీను గౌడ్(40) అనే వ్యక్తి 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ వారం రోజుల క్రితం మృతి చెందాడు. కళ్ళ ముందే కని పెంచిన కొడుకు కాటికి చేరుకోవడంతో దినదినం కృంగిపోయి మానసికంగా తీవ్ర ఆందోళనకు గురైన తల్లి పెద్దోళ్ల జనమ్మ(65) గురువారం మృతి చెందింది. ఒకే ఇంట్లో వారం రోజుల్లో ఇద్దరు తల్లి కొడుకులు అనుకోకుండా మరణించడం పట్ల గ్రామంలో అధిక సంఖ్యలో ప్రజలు చలించిపోయి కుటుంబానికి సానుభూతి తెలిపారు. జెల్ల పరమేష్ గౌడ్ యువసేన మరో అడుగు ముందుకు వేసి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం చేసి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ యువసేన సభ్యులు కరుణాకర్, నగేష్, ప్రసాద్, బాలస్వామి, నాగరాజు, భాస్కర్, గణేష్ తదితరులు ఉన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చంద్రయాన్ 3 చంద్రుడిపై విజయవంతంగా దక్షిణ దృవం వైపు లాండింగ్ అయిన రోజును జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరురపుతారు. ఈ సందర భంగా విద్యార్థులకు అంతరిక్ష దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కెవిపి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## జనగాం ఉన్నత పాఠశాలలో సిసి కెమరాల ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమరాలను శుక్రవారం ఎస్ఐ జగన్ ప్రారంభించారు. ఈ సందర భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఎలాంటి అసాంఘిక కార్యకళాపాలు జరుగకుండా సిసి కెమరాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉదయ ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, ప్రజలు తదితరులున్నారు.

## కేరళ వరద బాదితులకు చందన స్కూల్ బూరి విరాళం

*చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త*




ఇటీవల కేరళ రాష్ట్రంలో సంభవించిన వరద బాదితుల సహాయార్థం స్థానిక చందన స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం సౌజన్యంతో సమకూర్చిన రూ.17 వేల విరాలానాన్ని సిఐ అశోక్‌రెడ్డి చేతుల మీదుగా సిఎం సహాయ నిధి కి పంపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సిఐ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విపత్తు సమయాల్లో విద్యార్థి దశలోనే స్పందించడం నేర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారి రామేశ్వరీ, డైరెక్టర్ అవ్వారి గోవర్ధన్, ఉపాధ్యాయులు కె.స్వప్న, పద్మ, గీత, రేణుక, స్వప్న, జగదీశ్వరీ, అర్చన, కవిత, శ్రీలత, రమ, దీప, లావణ్య తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణం కోసం గోళి నరేందర్‌రెడ్డి విరాళం

*బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త*



బీబీనగర్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం నిర్మాణం కోసం బీబీనగర్ తాజా మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి తనవంతుద సహాయంగా సమకూర్చిన రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివయ్య, ఆకుల సత్తయ్య, సామల ప్రభాకర్, వీరేశం, శంకర్, సత్యనారాయణ తదితరులున్నారు.

## దోమల నివారణ మందు పిచికారి

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామంలో విష జ్వరాల బారిన పడకుండా నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారుజ ్వరాలు తీవ్రత తగ్గేందుకు సర్వేతోపాటు మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు నివారణ కోసం గ్రామంలోని పలు వీధుల్లో దోమల నివారణ మందులు కొడుతున్నట్లు చెప్పారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృసి చేయాలన్నారు. సమస్య ఉన్నట్లయితే దృష్టికి తీసుకువస్తే తక్షణంగా పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీతారాములు, నాగార్జున, ఆశాలు లక్ష్మీ, వనజ, అనిత, వాణి తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కోదాడ ప్రభాతవార్త:

భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, సిజిఆర్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ యాశాల వెంకటరెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ యంగ్ ఎర్త్ లీడర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచేందుకు గ్రీన్ రెవల్యూషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఔషధ మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలలతో పాటు ప్రతి ఇంట్లో ఔషధ మొక్కలు నాటాలని తల్లిదండ్రులు బీపీ, షుగర్ వంటి ఇతర వ్యాధుల బారిన పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు




50 మొక్కలను దత్తత తీసుకొని నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ ఎల్.దేవరాజు, శంకరయ్య, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుడు కుక్కడపు ప్రసాద్

కోదాడ ప్రభాతవార్త:



పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వ్యక్తి కుక్కడపు ప్రసాదు అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యం లో కుక్కడపు ప్రసాద్ నాలుగో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రసాద్ నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో పుట్టి విద్యార్థి దశ నుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై నాటి నుండి చనిపోయేంతవరకు ఎర్రజెండా మార్క్సిస్టుపార్టీ కోసం నిస్వార్థంగా పనిచేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తలపైన ఉందన్నారు. ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్.సూర్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్యర దేవరం వెంకటరెడ్డి, జె.నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాగటి రాములు, షేక్ సైదా, ఏనుగుల వీరాంజనేయులు, పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని, దాసరి శ్రీనివాస్, షేక్ రెహామాన్ జీ, సిహెచ్.భీమయ్య, షేక్ బాలె మియా, ఎన్.పాపచారి, కుక్కడపు బాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లెక్చరర్‌ల నిరసన

నడిగూడెం,ఆగష్టు23,ప్రభాతవార్త :



సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం లెక్చరర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయకపోతే నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు జానిపాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్, వెంకటేశ్వరరావు, ఉపేందర్, నాగరాజు, శ్రీనివాస్, శ్రీనివాసరావు, వీరన్న, మధార్, రాములు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు

నడిగూడెం,ఆగష్టు23,ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామపంచాయతీలకు పక్కా భవనాల నిర్మాణానికి, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల కృషితో నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. నడిగూడెం గ్రామ పంచాయతీ పక్కా భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కాగిత రామచంద్రాపురం, బృందావనపురం, తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం గ్రామాలలో ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క భవనానికి రూ.11లక్షలు విడుదల అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిధులు మంజూరు చేయించడం పట్ల మాజీ జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

# శరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

కోదాడ ప్రభాతవార్త:




కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం పట్ల 70 శాతం రైతులకు రుణమాఫీ అందని పరిస్థితి ఏర్పడిందని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. అనంతరం ఇంచార్జి డిఏవోకి అనిల్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జె.బసవయ్య, దేవర వెంకటరెడ్డి, షేక్ సైదా, ఏనుగుల వీరాంజనేయులు, నాయకులు సిహెచ్.భీమయ్య, వి.రాములు, డి.శ్రీనివాస్, సూర్యనారాయణ, నరసింహారావు, రాంబాబు, రహీం తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్టేట్ టాస్కోఫోర్స్ టీం

కోదాడ ప్రభాతవార్త:



కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గంలో గల పలు గురుకుల పాఠశాలను, అంగన్వాడీ సెంటర్లను స్టేట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఓఎస్డీ ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కోదాడ నియోజకవర్గం చిలుకూరులోని అంగన్వాడీ సెంటర్‌తో పాటు ఆకుపాములలో గల బీసీ బాలుర గురుకుల పాఠశాల, చిలుకూరు మీట్స్ కళాశాలలో గల బీసీ మహిళా గురుకుల పాఠశాలతోపాటు హుజుర్నగర్‌లోని మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను వారు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకొని వారితో పాటు కలిసి భోజనం చేశారు. అదేవిధంగా బియ్యం నాణ్యతను, వంట సామాగ్రిని ఉపయోగించే సరుకులను ఎక్కడ స్టోర్ చేస్తున్నారు అని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం ఇవ్వాలని, క్వాలిటీ వంట సరుకులు తీసుకురావాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఎస్ఐ జంగయ్య, కోదాడ డిటిసిఎస్ ఎం రామ్ రెడ్డి ఉన్నారు.

# సీఈవోగా కిరణ్‌కుమార్‌రెడ్డి

నడిగూడెం,ఆగష్టు23,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సీఈవోగా బీరవల్లి కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న యలమందరావు చింతలపాలెం మండలానికి డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు సింగిల్‌విండో చైర్మన్ కొల్లు రామారావు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఈవో కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు మండల స్థాయి పోటీలు

నడిగూడెం,ఆగష్టు23,ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతులు చదివే విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గెలుపు, ఓటములను పక్కన పెట్టి పాల్గొనడాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తను శ్రీ, షేక్ ఉమేదా, ప్రసన్న, షేక్ నాస్మిన్, కృష్ణవేణి, షేక్ బాషిరత్, నతిష, బహుమతులను గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారు ఈ నెల 27న సూర్యాపేటలో జరిగే పోటీలకు హాజరు కావా లన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు రామారావు, గురుస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, అహల్యాదేవి, మిరాజ్‌ఉద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, ఫిరాజుద్దీన్, కృష్ణ, కోటయ్య, రవికృష్ణ, మధు, పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేని రుణమాఫీ చెయ్యాలి

**మునగాల ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా ప్రకటించిన రుణమాఫీ 60 శా4తం రైతులకు రుణమాఫీ కాలేదని, వెంటనే రైతులందరికీ రుణమాఫీ షరతులు లేకుండా చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మునగాల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణకు మునగాల మండల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం నాయకులు మండవ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి కంచర్ల భూపాల్‌రెడ్డికి లేదు

ఒటమితో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు
వ్యక్తిగత విమర్శలు చేస్తే ఉరికిచ్చి కొడతాం
కంచర్ల భూపాల్‌రెడ్డి తన భాషను మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు
బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదు
గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టిన బుద్ధి రాలేదు
గుమ్ముల మోహన్‌రెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి లేదని నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, నల్గొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆయన చేసిన వ్యక్తిగత విమర్శలను తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మరోసారి వ్యక్తిగత దూషణలు చేస్తే కంచర్ల భూపాల్‌రెడ్డిని ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు అదేవిధంగా క్లాక్ టవర్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో కంచర్ల భూపాల్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై నోటి దురుసుతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడని ధ్వజమెత్తారు. నల్గొండ పట్టణంలో అక్రమంగా కట్టిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం సంగతి ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు, ధర్నాలు చేసుకునే హక్కు ఉంటుంది కానీ స్థాయిని మరిచి మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే బట్టలూడదీసి కొడతా మని స్పష్టం చేశారు. అధికారంలో లేనప్పుడు కూడా తాము ప్రజల పక్షాన పనిచేస్తూ ఏలాంటి కేసులకు భయపడలేదని పేర్కొన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు సొంత ఖర్చులతో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న మంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కంచర్ల భూపాల్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని పేర్కొన్నారు. ఒక్క రోడ్డు వేసి మొత్తం అభివృద్ధి వేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆరోపించారు. నల్గొండ నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి రోడ్లు వేయించింది.. సబ్ స్టేషన్లు నిర్మించింది.. కాలువలు నిర్మించింది మంత్రి కోమటిరెడినడ వెంకటరెడ్డి అని స్పష్టం చేశారు. గతంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపిగా, ఇప్పుడు మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ నియోజకవర్గంలో రోడ్ల కోసమే రూ.350 కోట్లు కేటాయించాడని అన్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడని పేర్కొన్నారు. కంచర్ల భూపాల్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మంత్రి కోమటిరెడ్డిపై నోటికి వచ్చినట్లు వ్యక్తిగతంగా మాట్లాడు తున్నాడని మరోసారి ఇదేవిధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్ల మెజార్టీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించి భూపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పిన ఇంకా సిగ్గు రాలేదని విమర్శించారు. ఆయన నోటి దురుసు వలన ప్రజలు ఎంతోమంది పార్టీ నేతలు దూరమైన ఇంకా తన వైఖరి మార్చుకోలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ గుండాలు, రౌడీలు అంటూ సంబోధిస్తున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఘర్షణలు చోటు చేసుకున్న దాఖలాలు లేవని స్పష్టం చేశారు. కంచర్ల భూపాల్‌రెడ్డి తన నోటి దురుసుతో అందరిని దూరం చేసుకున్నాడని పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకోని కక్షపూరితంగా ఎందరినో కొట్టించాడని విమర్శించారు. ప్రజల చీత్కారానికి గురైన కంచర్ల ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని తేని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ ఎంపిపి మనిమద్దె సుమన్, కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, ఏర్పుల రవి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, వంగాల అనిల్‌రెడ్డి, గురిజ వెంకన్న, నాగేశ్వరరావు, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, వెంకన్న, గణేష్, మామిడి కార్తీక్, పోలే జయకుమార్, గిరి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి
### మాజీ జడ్పిటిసి మాద యాదగిరి



**కట్టంగూర్, ఆగస్టు 23,ప్రభాతవార్త** నిరుపేద కుటుంబాలపాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి పథకమని కట్టంగూర్ మాజీ జడ్పిటిసి మాద యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంజూరు చేయించిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సిఎం సహాయనిధి చెక్కులను ఆయన చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దన్న సంకల్పంతోనే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రవేశపెట్టారని, దీనిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈసందర్భంగా ఈదులూరు గ్రామానికి చెందిన రామాచారికి, కట్టంగూర్‌నకు చెందిన గౌస్ కుటుంబానికి, సిరిగిరి జ్యోతిమల్లేష్ కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్ నాయకులు బెజవాడ సైదులు, మిట్టపల్లి శివశంకర్,రెడ్డిపల్లి వీరస్వామి, పోగుల చంద్రయ్య,మర్రి రాజరత్నం, ముత్యాల లింగం,గోశిక అంజన్‌కుమార్,ఐతగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్,సిరిగిరి లక్ష్మయ్య,ఐతగోని అజయ్,కొంపెల్లి సైదులు, మహ్మద్ గౌస్‌పాష తదితరులు పాల్గొన్నారు

# నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది



శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ప్రస్తుత 2020 రెవెన్యూ (ఆర్ఓఆర్) చట్టం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు ఉపయోగకరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు 2024 ముసాయిదాపై ఏర్పాటు చేసిన సదస్సు చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు కలిగే ఇబ్బందులను పరిష్కరించే అవకాశం చట్టంలో ఉండాలని అలాగే తప్పులు సవరించే అవకాశం చట్టం కల్పించాలని 2020 లో ఏర్పాటు చేసిన చట్టంలో అప్పీళ్లకు అవకాశం లేదని కొత్త చట్టంలో వాటికి స్థానం కల్పించడం జరుగుతుందని ఎక్కడైనా పొరపాటు జరిగితే సవరించే అవకాశం సైతం నూతన ప్రతిపాదిత చట్టంలో ఉందని రానున్న ఆసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి అమల్లోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేల సంఖ్యలో బోగస్ పాస్ పుస్తకాలు ఉన్నాయని పాసు పుస్తకాలు ఉన్నవాళ్లకి భూములు లేవని ఇలాంటివన్ని తొలగించి పారదర్శక చట్టాన్ని తీసుకవచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందని చట్టాలు మారడం వల్ల వ్యవస్థలు కూలిపోకూడదని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇంకా మెరుగైన భూ రికార్డుల విధానాన్ని తీసుకవచ్చేందుకు 2020 చట్టం స్థానంలో 2024 చట్టం తెచ్చే క్రమంలో భాగంగా ఆగస్టు 3 నుండి క్షేత్రస్థాయిలో సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని రైతులకు నష్టం కలగకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అందుకే బహిరంగ చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు తదితరులతో సూచన సలహాలు తీసుకున్న ఈ సమావేశంలో ముందుగా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ప్రతిపాదిత చట్టాలలోని తేడాలను సైతం వివరించారు. ఈ చర్చా వేదికలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత చట్టంలో ఇబ్బందులను సులభంగా పరిష్కరించే పరిష్కారం కొత్త చట్టం ద్వారా అమలవుతుందన్న నమ్మకం తనకుందని రైతులకు ఇబ్బందులు లేనప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. భూములకు పహానితో సహా కార్డుదారుల జాబితా రూపొందించాలని కొత్త చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి ఒక సమయాన్ని నిర్దేశించాలని ముసాయిదా చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని అవసరమైతే కళాజాత బృందాలను ఏర్పాటు చేయాలని విశ్రాతం ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రబాకర్ సూచించారు.

**మిర్యాలగూడ రామచంద్రరావు :** చర్చలు, సమావేశాల పేరున కాలయాపన చేయకుండా ఆర్డినెన్స్ ద్వారా బిల్లు తీసుకరావాలని భూముల సర్వేకు విశ్రాంత ఉద్యోగులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి లీగల్ సెల్‌లను ఏర్పాటు చేయాలని చేను పేరుపై భూమి ఉండాలని కొత్త చట్టంలో అనుభవదారు పేరు ఉండాలని ప్రభుత్వ భూములు రోడ్లు స్థలాలకు ఒక అధికారి డిజిగ్నేషన్‌పై ఏర్పాటు చేయాలి.

**రామిరెడ్డి, కనగల్ :** కొత్త చట్టంలో పహాని తప్పనిసరి. సర్వే నెంబర్‌తో సహా ఫోటో కూడా జత చేస్తే బాగుంటుంది. నక్ష తప్పనిసరి ఉండాలి.

**అడ్వకేట్ నారాయణరావు :**చట్టంలో తప్పు చేసిన అధికారులకు శిక్షలు విధించాలి. వారిని బాధ్యులను చేయాలి.

**వీర్లపల్లి వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్ల సంఘం :** చట్టంలో పోడు భూముల అంశాలను చేర్చాలి. వాస్తవ సాగుదారు పేరు ఉండాలి. కౌలు రైతుకు గుర్తింపు ఇవ్వాలి అప్పీళ్లు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించాలి. అలాగే రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా , రాష్ట్రస్థాయిలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. సమగ్ర భూ సర్వే జరపాలి, బాగా పంపిణీ తాతల నుండి వచ్చిన భూముల విషయాల్లో సమగ్ర సర్వే జరపాలి

**చల్మడ గ్రామ నివాసి :**చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి. తప్పులు చేసిన అధికారులు, సిబ్బందిని బాధ్యులను చేయాలి. భూములకు సంబంధించి ఆడిట్ విధానం ఉండాలి.

**ఎక్కలూరి వెంకటరాములు :** భూములు కోల్పోయిన సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలివ్వాలి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, వివిధ వర్గాల ప్రతినిధులు ఈ చర్చలో పాల్గొన్నారు.

## శివన్నగూడెం రిజర్వాయర్ క్యాంపులో క్షయ వ్యాధి శిభిరం

మర్రిగూడ,23ఆగష్టు,ప్రభాతవార్త:



శివన్నగూడెం రిజర్వాయర్ క్యాంపులో మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి లెప్రసీ నోడ్ అధికారి ప్రేమ్‌కుమార్ ,సిబ్బంది క్షయ వ్యాధి శిభిరాన్ని శుక్రవారం నిర్వహించారు. క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిజర్వాయర్ సంబందిత అధికారులు,వైద్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,23ఆగష్టు,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్‌రెడ్డి గార్డెన్‌లో వట్టిపల్లి చౌరస్తాలోని భారత్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు మునుగోడు ఎమ్మెల్యే కోమరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.దామెర భీమనపల్లి సీనియర కాంగ్రెస్ నాయ కులు జగాల్ రెడ్డి ,ఎరుగండ్లపల్లి లక్ష్మయ్యయాదవ్ కుమార్తెల వివాహానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆశీర్వచనం పలికారు.ఈ కార్య క్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు, మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, జిల్లా నాయకులు పులిమామిడి నర్సి రెడ్డి, పాల్వాయి అనిల్‌రెడ్డి, కొల్కులపల్లి జంగయ్య,శ్రీనివాస్‌రెడ్డి,బేతం వెంకటేష్, జమ్ముల వెంకటేష్ గౌడ్,కృష్ణారెడ్డి, సిలువేరు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి అందజేత

మర్రిగూడ,23ఆగష్టు,ప్రభాతవార్త:



డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి ప్రాజెక్టు కాలువల పనులు పూర్తి చేయాలని 3వ రోజు రిలే నిరాహార దీక్ష అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులుకు శుక్రవారం వినతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నీలకంఠం రాములు, మైల సత్తయ్య, కొట్ట యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

..ఏడిఏ శ్రీలక్ష్మి

చింతపల్లి,23ఆగష్టు,ప్రభాతవార్త:



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అమలవుతుందని దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి అన్నారు.చింతపల్లి ప్రాథమిక సహకార కేంద్రం ఎస్బీఐ బ్యాంకులను శుక్రవారం ఆమె సందర్శించి రైతుల రుణమాఫీ,రెన్యూవల్స్ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 2 లక్షల రుణాలు దాటిన రైతులందరికీ రుణమాఫీకి సంబందించిన నిబంధనలు ప్రభుత్వం నుండి త్వరలో వస్తాయని తెలిపారు. రైతుల రుణమాఫీకి సంబందించిన ఏమైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయ అధికారికి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం చింతపల్లి రైతు వేదికను సందర్శించారు.చింతపల్లి మండలంలో రైతులకు సరిపడా ఎరువులు ఉన్నాయని అన్నారు.వారి వెంట మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి,వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక ఉన్నారు.

## గంజాయిపై యువత అప్రమత్తంగా ఉండాలి

కట్టంగూర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ



**కట్టంగూర్, ఆగస్టు 23,ప్రభాతవార్త** గంజాయిపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీనులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గంజాయి,మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన ర్యాలీలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల యువత పెడదారిన పట్టి సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడటం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, యువత,విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలను సంపాదించాలని పిలుపునిచ్చారు. మహిళలు తమ పిల్లలపై దృష్టి సారించి వారు సన్మార్గంలో పయనించేలా చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం గంజాయిరహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎపిఓ కస్పరాజు సైదులు, ఎపిఎం కె.రాంమోహన్,హెడ్‌కానిస్టేబుల్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య, సిసిలు కారింగుల శంకర్, వెంకన్న, మల్లీశ్వరీ, టెక్నికల్ అసిస్టెంట్ రాణి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## యాద సురేష్ మృతి పార్టీకి తీరని లోటు

**కోదాడ ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్ మృతి పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కనగాల వెంకటరామయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురలు నూనే సులోచన అన్నారు. అనారోగ్యానికి గురై మృతి చెందిన సురేష్ అంతిమయాత్రలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, బీజేపీ రాష్ట్ర కమిటీ, జిల్లా, డివిజన్ నాయకులు ఓరుగంటి కిట్టు, యాద రమేష్, కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించి, సంతాపం తెలిపారు.






## జెడ్పీహెచ్ఎస్‌లో మద్యాహ్న భోజనం తనిఖీ

చండూరు,23ఆగష్టు,ప్రభాతవార్త:



విద్యార్థులకు రుచికరమైన సంతృప్తి కరమైన భోజనం అందించాలని నల్లగొండ జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రాజశేఖర్ అన్నారు. శుక్రవాంర చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్యాహ్న భోజన తనిఖీలో భాగంగా భోజనం చేసిన అనంతరం అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.కోడిగుడ్ల పంపిణి,భోజనం నిర్వహణ, ఇతర వసతుల వివరాలను ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం,ఉపాద్యాయులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల సివిల్ సప్లై అధికారులు జ్యోత్స్న,స్వామి, టెక్నికల్ అధికారి పులిసింగ్‌లు పాల్గొన్నారు.

## భారత్ చంద్రయాన్ విజయోత్సవ సభ


చండూరు,23ఆగష్టు,ప్రభాతవార్త:



జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శుక్రవారం చండూరు హైస్కూల్లో భారత్ చంద్రయాన్ విజయోత్సవ సభ జరిగింది. ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం ఆధ్వర్యంలో విక్రమ్ సారాభాయ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాద్యాయుడు కె.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అంతరిక్ష శాస్త్రీయ విషయలను విద్యార్థులకు ఆసక్తికరంగా వివ రించారు. విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుల బృందం పాల్గొన్నది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చండూరు,23ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల భారతి చంద్ర గార్డెన్‌లో శుక్రవారం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి యాదయ్య కుమారుడు నరేస్ వివాహ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గండ్రపల్లి మాజి సర్పంచ్ బూతరాజు ఆంజనేయులు,మాజి సర్పంచ్ నల్లగంటి మల్లేశం,గంట సత్యం,మాస కృష్ణ,మణిపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

చిట్యాల రూరల్, ఆగస్టు 23, (ప్రభాతవార్త):
చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలను ఆ పాఠశాల సైన్స్ పరంగా చాలా మార్పులు వచ్చాయని సైన్స్ ఉపాధ్యాయులు ఏషమల నాగయ్య, సిరవరుణకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడు, పద్మవిభూషణ్ డాక్టర్ విక్రమ్ సారాబాయ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన రంగానికి విక్రమ్ సారాభాయ్ చేసిన కృషి, పట్టుదలనే నేటి ఇస్రో ఏర్పాటుకు మూలమని ఆయన సేవలను కొనియాడారు. అలాగే భారత అంతరిక్ష పరిశోధనారంగం పుట్టుక నుండి నేటి వరకు వివిధ దశలు, పరిణామ క్రమము, చేపట్టిన కార్యక్రమాలు సాధించిన విజయాలను, రాకెట్ల ప్రయోగ విధానము, ఉపగ్రహాల పనితీరు, అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేని ప్రదేశంలో శాస్త్రవేత్తలు జీవనవిధానం ఎలా ఉంటుందనే అంశాలకు



సంబంధించిన వీడియోల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ లతీఫ్, రజిత, సైదులు, కృష్ణమూర్తి , విద్యార్థులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన జానయ్య గౌడ్

నకిరేకల్ 23 ప్రభాతవార్త



నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో గల 12వ వార్డుకు చెందిన అనంతుల వినయ్‌కుమార్ గౌడ్ ఆకాల మరణం చెందగా ఉదయం ఎర్రకుంట దగ్గర గల వారి స్వగృహం నందు వినయ్ గౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్, అలాగే కే.శే.కొండ నాగయ్య గౌడ్, ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలను కుటుంబ సభ్యులకు ట్రస్ట్ చైర్మెన్ కొండ శ్రీను గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ బానోత్ వెంకన్న, మాచర్ల సైదులు, గుడుగుంట్ల బుచ్చిరాములు గౌడ్, యేషబోయిన కొమరయ్య యాదవ్, వంటేపాక వెంకన్న పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలులో కాంగ్రెస్ విఫలం

మాజీ ఎంపిటిసి సభ్యుడు కొయగూర నర్సింహగౌడ్



**చిట్యాల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులందరికి రూ.2లక్షల వరకు రుణమాఫీతో పాటు రూ. 15వేల రైతు భరోసాను అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, కానీ దాన్ని నెర వేర్చడంలో పూర్తిగా విఫలమ య్యారని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామమాజీ ఎంపిటిసి సభ్యుడు, బిఆర్ఎస్ నాయకుడు కొయగూర నర్సింహ గౌడ్ ఆరో పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని, రూ. 15వేల రైతు భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15నాటికి రాష్ట్రంలోని రైతులందరికీ సుమారు రూ.31వేల కోట్లు పంట రుణమాఫీ చేస్తానని దేవుళ్ళపై ప్రమాణం చేసిన సిఎం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని, అందులో రూ. 9వేల కోట్ల వరకు కోత పెట్టాడని విమర్శించారు. రైతాంగానికి ఇప్పటి వరకు రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ముత్యాలమ్మగూడెం యూత్ నూతన అధ్యక్షునిగా నర్సిరెడ్డి

చిట్యాల, ఆగస్టు 23, (ప్రభాతవార్త):



చిట్యాల మున్సిపాలిటీలోని ముత్యాలమ్మ గూడెం యూత్ నూతన అధ్యక్షునిగా నల్ల నర్సి రెడ్డి ఏకగ్రీవంగా ఎనుకున్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో యువజన సంఘం గౌరవ సలహాదారులు ఎల్ల మల్లేశం, బెల్లి సత్తయ్య, బొడ్డుపల్లి చంద్రశేఖర్‌ల అధ్యక్షతన జరిగిన యూత్ కమిటి సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులుగా కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా కొంపల్లి రవి, నల్లా మహేందర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి మల్లేష్, కోశాధికారిగా దేవనబోయిన సైదులు, సహాయ కార్యదర్శిగా శిరసనవాడ కృష్ణ, దమ్మాల నరేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సిలివేరు కిరణ్, కార్యవర్గ సభ్యులుగా చింతకుంట్ల తిరుపతి రెడ్డి, బొబ్బల మల్లేష్, బందారు నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా పుష్పాభిషేకం

చిట్యాల, ఆగస్టు 23, (ప్రభాతవార్త):



శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పుష్పాభిషేకం కార్యక్రమాన్ని లక్ష్మీనర్సింహస్వామి రిటైర్డ్ ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహచార్యులు పుష్పాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. పుష్పాభిషేకం కార్యక్రమ దాతలు కందిమల్ల రేణుక శిశుపాల్‌రెడ్డి, ఎడ్ల సతీష్, పల్లె నరేందర్ రెడ్డిలను అర్చకులు ఆశీర్వచనం అందించారు. కౌన్సిలర్ పందిరి గీత రమేష్, చందా నాగలక్ష్మి, వాసా రాధ, పందిరి అరుణ, వేలుపల్లి సంధ్య, గురిజ పద్మ, బూర్గు ఉష, మంజుల, దేవి, లక్ష్మి అర్చకులు గోవింద్, శుభం, మిశ్రా, పాలకవర్గ సభ్యులు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సింహరెడ్డి రుద్రారపు లింగయ్య, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, ప్రతాపరెడ్డి, సాయి తదితరులున్నారు.

## మధ్యాహ్నం భోజనశాలలను పరిశీలించిన డి. నాగేశ్వర్‌రావు

కేతేపల్లి, ఆగస్టు 23, (ప్రభాతవార్త):



జిల్లా సివిల్ సప్లై అధికారి డి. నాగేశ్వర్‌రావు కేతేపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనశాలలో సివిల్ సప్లై బియ్యం నాణ్యతను పరిశీలించి మంచిగా ఉన్నాయని బియ్యం చెడిపోకుండా గాలి వెలుతూరు మంచిగా ఉన్న స్థలంలో ఉంచాలని మరియు విద్యార్థులతో మాట్లాడి చదువు భోజనం మంచిగా ఉన్నాయా అని వాకబు చేయగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. మరియు అంగన్వాడీ సెంటర్ నెంబర్ 4,5 పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ, డిటి సివిల్ సప్లై దీపక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి నరేష్, ఎంపిఓ, పిఎస్ పాల్గొన్నారు.

## కొన్ని సవరణలతో చట్టం అమలు చేయండి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగ ఏర్పాటు చేయబోతున్న ఆర్.ఓ. ఆర్ రెవెన్యూ చట్టానికి సంబంధించి కొన్ని సవరణలతో ఈ చట్టం అమలుతో ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉండడంతో పాటు రైతులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కరింబడతాయని నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి నాయకులు కన్నెబోయిన నర్సింహ్మా అన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నర్సి రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ చట్టానికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఎన్‌పిఎస్ తరపున ఆయన పాల్గొని రెవెన్యూ చట్టానికి సంబంధించి పలు సూచనలను చేశారు.చట్టంలో పొందుపరిచిన విధంగా రిజిస్ట్రేషన్‌కు ముందు ఖచ్చితంగా సర్వే చేయాలనే నిబంధనకు అనుగుణంగా సదుపాయాలు, టిపన్స్ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు.అదే విధంగా రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏమేనా సమస్యలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకునేందుకు గాను రిజిస్ట్రేషన్‌కు మ్యుటేషన్‌కు మధ్య కొంత సమయం ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు .రిజిస్ట్రేషన్‌కు సంబంధించి భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గాను గతంలో ఉన్న విధంగా అమెండ్‌మెంటు రిజిస్టర్‌ను నిర్వహించాలని కోరారు.గతంలో పహనీల నిర్వహణలో వీఆర్ఓలు పొరపాట్లు చేయడంవల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు, వాటి పరిష్కరణకు కోర్టుల చుట్టూ కూడా తరుగుతూ కాలాన్ని, ధన్నాన్ని వెచ్చించారు కావున పహనీల వ్యవస్థను కంప్యూటరీకరించాలని లేదా ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

నార్కట్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త
కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం మరియు వారి అభివృద్ధికి కృషి చేసేందుకు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా కో-ఆపరేటివ్ ఇన్స్‌పెక్టర్ కే.దశరథ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నిక నిర్వహించారు.గ్రామ సంఘం సభ్యులు అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శి కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు పనస వాసు గౌడ్, ఉపాధ్యక్షుడు బత్తిని రమేష్ గౌడ్, కార్యదర్శి పనసము ధనంజయ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పనసము జడికల్లు గౌడ్, రమేశ్ గౌడ్, శంకరయ్య గౌడ్, చిన్న శేఖర్ గౌడ్, నోముల కరుణాకర్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# ఏఐఎస్ఎఫ్ జెండా విద్యార్థులకు అండ

*నాగార్జునసాగర్ 23 ప్రభాతవార్త*

ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా నాగార్జునసాగర్ మండల కేంద్రంలోని హిల్ కాలనీ బస్టాండ్ దగ్గర ఏఐఎస్ఎఫ్ నాగార్జునసాగర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 89వ వార్షికోత్సవాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగాలు, పోరాటాలే ధ్యేయంగా అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) పనిచేస్తుందని శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో కార్పొరేట్ విద్యా వ్యవస్థ పాలకుల అనాలోచిత సంస్కరణపై మరో పోరాటానికి విదార్థులు సిద్ధం కావాలని ఆయన కోరారు. స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఏర్పాటు కాబడి నేటికి 88 సంవత్సరాలు పూర్తి చేసుకోని 89వ వసంతాలు అడుగుపెట్టి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. మెకాలే విద్యా విధానం మాకొద్దంటూ విద్యా రంగంలో సంస్కరణ కోసం పోరాడి కొఠారి కమిషన్ సిఫారసుల అమలు



చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌దే అన్నారు. మహిళలపై జరగుతున్న దాడులకు, అశ్లీల సాహిత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వ హించిందన్నారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకోని పోరాడాలన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మకమైందని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని ధ్వంసం చేసే కుట్రలను తిప్పికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్‌బాబు, డివిజన్ ఆఫీస్బేరర్స్ జాటవత్ పవన్, రూపావత్ విష్ణు, రామావత్ శ్రీకాంత్, విజయ్, శివశంకర్, నాయకులు వరప్రసాద్, శివ, సిద్దు, రవి, జయ, మానస, అక్షయ, శిరీష, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి చెరువులోకి చేరుతున్న సాగర్ నీరు

**- వర్షాభావ పరిస్థితుల వలన ఇంకా పూర్తి స్థాయిలో నిండని చెరువులు**

**- చిన్న నీటి వనరుల కింద ఆలస్యం అవుతున్న సాగు**

*నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త*

నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు ప్రాంతంలో చెరువులకు ఇప్పుడిప్పుడే సాగర్ నీరు చేరుతుంది. ఈనెల 2న నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి ఎడమ కాలువకు సాగు నీరు విడుదల చేసినప్పటికీ సాగర్ కాలువ నుండి చెరువు లలోకి ఫీడర్ ఛానల్ లేకపోవడం ఈ ప్రాంతంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అడపా దడపా కురిసిన వర్షాలకు, ముసుర్లకు చెరువుల్లోకి, కుంటల్లోకి నీరు రాలేదు. దీంతో చిన్న నీటి వనరులను ఆధారంగా చేసుకొని వ్యవసాయం చేస్తున్న రైతులు ఆలస్యంగా వ్యవసాయ పనులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. గత సంవత్సరం కాలువలకు నీరు విడుదల చేయకపోవడం పూర్తి స్థాయిలో సాగు చేయకపోవడం, చెరువుల్లో చుక్క నీరు లేకుండా ఎండిపోవడం ఇంకా నేటికి కూడా ఎండ వేడిమి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉండి చల్లబడకపోవడం వలన పంట పొలాల నుండి



చెరువులలోకి నీరు చేరడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. సాగర్ ఆయకట్టు రైతులు వరి నాట్లను ముమ్మరం చేయడంతో జాలునీరు చెరువుల్లోకి చేరు తుంది. చెరువులు, కుంటలలో నీరు నిండితే వీటి పరిధిలోని రైతులు వ్యవ సాయ పనులు ప్రారంభించే అవకాశం ఉంది. సాగర్ కాలువ నుండి చెరువుల్లోకి ఫీడర్ ఛానళ్లు నిర్మి స్తే ఆయకట్టు ప్రాంత రైతుల వల్లనే సాగు చేపట్టే అవకాశం ఉందని రైతులు ఆశాభావ ం వ్యక్తం

# అధికారులూ..నన్ను బాగు చేయరూ...

**ఇంత నిర్లక్ష్యమా**

*మర్రిగూడ,23ఆగష్టు,ప్రభాతవార్త:*


అధికారులూ..నన్ను బాగు చేయరూ......ఇంత నిర్లక్ష్య ధోరణా నాలో ప్రవహిస్తున్న వర్షపు నీటిలో ఆయాస ప్రయాసలతో ఇబ్బందులు పడుతూ పాద చారులు, వాహనదారులు వెళుతున్నారేతప్ప మరమ్మత్తులు చేపడుదామన్న ఏ ఒక్క అధికారి మనసు అంగీకరించకపోవడం నా దురదృష్టకరం...మర్రిగూడ సర్వే నెంబర్ 17లో నిర్మించబడిన రైతు వేదిక ఆనుకుని ఉన్న రహదారిని నేను నా నిర్మాణం కనీసం 30 సంవత్సరాల క్రితం జరిగింది.అప్పట్లో పాత ఎంపిడివో కార్యాలయానికి మండల కేంద్రంగుండా నాపై నడుచుకుంటూ వాహనాలు వెళుతూ ఉండే అధికారులు నేడు నన్ను మర మ్మత్తుల చేయకుండా కన్నెత్తైనా చూడటం లేదు.నేడు రైతులు, అధికారులు కూడా నిలిచిపోయిన పాడు గుంటలో నుండి ప్రయాణిస్తున్నారే తప్ప మరమ్మత్తులు చేపట్టి వెళదామన్న మనసు ఏ ఒక్క అధికారికి రాకపోవడం విడ్డూరంగా ఉంది.ఇక్కడి నుండి వెళ్లే కార్యాలయ అధికారులు,పారెస్ట్ ,ఉపాధిహామీ, వెలుగు, వ్యవసాయ అధికారులు మండల విద్యాధికారులు, ఎంపిడివో కార్యాలయం సిబ్బంది నేడో రేపో పాల డైరీ కేంద్రం కూడా స్థాపించడం కోసం ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.ఇంతమంది అధికారులు నాగుండా ప్రయాణం చేసూనత ఒక్కసారి నా ఆత్మఘోషను కూడా పట్టించుకోవాలని కోరుతున్నాను.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 23 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

*చిట్యాల, ఆగష్టు 23, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీని, రైతుల రుణఖాతాలో జమ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతు సంఘం, సిపిఎంల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈఓ మనీషాకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అరురి శ్రీనివాస్, జిట్ట సరోజ, కత్తుల లింగస్వామి, శీలి రాజయ్య, గుడిసె లక్ష్మినారాయణ, రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, మెట్టు నరసింహ, అరూరి నరసింహ, సుర్కంటి బుచ్చిరెడ్డి, ఊడుగు సత్తయ్య, ఇందిరా, బండారు జనార్ధన్ పాల్గొన్నారు.

# మేలు జాతి గేదెల ద్వారా అధిక పాల ఉత్పత్తి

*నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త*



మేలు జాతి గేదెల ద్వారా అధిక పాల ఉత్పత్తి లభిస్తుందని కల్మలచెరువు పశు వైద్యాధికారి సురేష్ సూచించారు. ఆయన శుక్రవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని రైతు వేదికలో మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల, పాలకీడు మండలాలకు చెందిన మహిళ సంఘాల సభ్యులకు డైరీ, పాడి గేదెల పెంపకం, నాటు కోళ్ల పెంపకం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మహిళలకు పలు సూచనలు ఇస్తూ మేలు జాతి పాడి గేదెల పెంపకం ద్వారా పొందే లాభాలని తెలిపారు. అధిక పాల ఉత్పత్తికి తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల డిఆర్ డిఏ ఏపిఎం కె.నాగేందర్, నేరేడుచర్ల, పాలకీడు మండలాల సిసిలు జైతురాం, ఎల్లయ్య, సైదులు, నేరేడుచర్ల మండల సమైక్య అధ్యక్షురాలు పార్వతి, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన అధికారులు

*భువనగిరి ప్రభాతవార్త:*

రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టల్‌లలో సన్న బియ్యం నాణ్యతను పౌర సరఫరాల అధికారులు పరిశీలించారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎస్.జగదీష్ కుమార్, సహాయ పౌర సరఫరాల అధికారి రోజారాణి నేతృత్వంలో పౌర సరఫరాల సాంకేతిక సిబ్బంది, భువనగిరి, బీబీనగర్ మండలంలోని పలు హాస్టల్‌లో, మండల ప్రజా పరిషత్ స్కూల్, బీబీనగర్ మహాత్మా జ్యోతిబాపులే స్కూల్, జూనియర్ కళాశాల, జిల్లా ప్రజా పరిషత్ స్కూల్-2, కేజీబీవీ భువనగిరి, బీబీనగర్-2 అంగన్‌వాడీ, మాస్ కుంట అంగన్‌వాడీ, సంజీవనగర్ అంగన్‌వాడీ వంటి అంగన్ వాడీ కేంద్రాలలో తనిఖీలను నిర్వహించారు. ఆయా కేంద్రాలలో నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించి శాంపిల్స్ తీసుకున్నారు. ఈ పరిశీలన తర్వాత జిల్లాలో సరఫరా చేసిన బియ్యము నాణ్యంగానే ఉన్నాయని, వార్డెన్‌లు కూడా వాటిని వండేటప్పుడు శుభ్ర పరిచి, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, తగు సూచనలు చేశారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులు సహకరించాలి

## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, అగస్టు 23 ప్రభాతవార్త*

మాదకద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులతో పాటు అందరూ సహకరించాలని మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ అధికారి రాజశేఖర్‌రాజు అన్నారు. 'మిషన్ పరివర్తన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక కేఎన్‌ఎం డిగ్రీకళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణావల్ల కలిగే దుష్ప్రయోజనాలను వివరించడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణ, డయల్ 1930, షీటీమ్, డయల్ 100ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా నల్లగొండను మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ



పట్టణ సిఐ నాగార్జున, ఎస్ఐలు సుధీర్‌కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## ఎమ్మెల్యే బాలు నాయక్

*చింతపల్లి,23ఆగష్టు,ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ చింతపల్లి మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వల చేసి క్రీడలను ప్రారంభించారు.ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ,ఉపాద్యాయ బృందం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలు ముఖ్యమని పాఠశాల స్థాయినుండే క్రీడలను ప్రోత్స హించాలన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా ఏకాగ్రతను పెంపొందిస్తాయన్నారు.క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని అన్నారు.ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది అని పలుకుతుందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పోటీల్లో



పాల్గొనగా, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో నియోజకవర్గ జట్టుకు టీంను ఎంపిక చేస్తామన్నారు.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ,కృషి పట్టుదల ఉంటే యువత ఉన్నత శిఖరాలను చేరవచ్చని ఆయన పేర్కొన్నారు. రానున్న భవిష్యత్తు అంతా భావి భారత పౌరులు, యువత దేనని, భారత దేశానికి మూల స్థంభం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్య క్రమంలో మండల ప్రజా ప్రతి నిధులు, నాయకులు, వివిద అనుబంధ సం ఘాల నాయకులు, ప్రభుత్వ ప్రైవుటు ఉపాద్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి నాణ్యతపై సర్వే

*మొదటి పేజి తరువాయి*

కేంద్ర ప్రభుత్వం సర్వే చేయించింది. మిషన్ భగీరథ ట్యాంకులు కూడా శుభ్రంగా ఉండడం లేదని ఆరోపణలు రావడంతో కేంద్ర ప్రభుత్వం సర్వే చేయించేందుకు నిర్ణయించి పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జల్ జీవన్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో క్షేత్రస్థాయిలో నీటి నమూనాలు సేకరించారు. నీటిసరఫరాపై సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి విచారణ చేశాయి. సేకరించిన నమూనాలను త్వరలో పరీక్షలు చేయనున్నారు. నీటి పరీక్షలు అనంతరం నివేదికల ఆధారంగా ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించనుంది. నివేదికలు అనుకూలంగా ఉంటే మిషన్ భగీరథ నీటిని కొనసాగించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475, నల్లగొండ జిల్లాలో 844, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి నల్లకగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది. నీటి పరీక్షలకు నమూనాలు కూడా సేకరించారు. గ్రామాల్లో సర్వే చేసిన అంశాలను జల్జీవన్ మిషిన్ గోప్యంగా ఉంచింది. ఎలాంటి సమాచారాలు ఇవ్వకుండా నేరుగా గ్రామాల్లోకి వెళ్లి విచారణ చేశారు. రహస్యంగా గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపారు. ఒక దశలో మిషన్ భగీరథ పథకము ఫెయిల్ అయిందని విమర్శలు రావడంతో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కూడా నీటి నమూనాల సేకరణ చేపట్టడంతో పాటు పరిశుభ్రమైన నీరు అందించే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. ప్రతి గ్రామంలో సర్వే సందర్భంగా పూర్తి వివరాలను సేకరించారు. గ్రామం పేరు, ఇంటి నెంబరు, ఇళ్లకు ఏర్పాటు చేసిన కుళ్లాయి కనెక్షన్, ప్రతిరోజు ఎన్ని లీటర్లు మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. తాగడానికి మీరు వినియోగిస్తున్నారా తదితర వివరాలను క్షేత్రస్థాఇలో పరిశీలించారు. వివరాలన్నీ యాప్‌లో నమోదు చేశారు. ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయడంతో పాటు మిషన్ భగరీధ పథకం ద్వారా కొంత నీటిని, స్థానిక బోరు బావులతో కొంత నీటిని కలిపి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. నీటి నమూనాలను కూడా సేకరించడంలో పలు నిబంధనలు పాటించారు. ట్యాంకుల వద్ద, కుళాయిల వద్ద నమూనాలు సేకరించారు. సర్వే బృందాలు సేకరించిన అంశాలు యాప్‌లో నమోదు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీలకు, ఆరోగ్య కేంద్రాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. నీది నమూనాలను సేకరించారు. స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో సర్వే చేపట్టారు. నమూనాలు సైతం సేకరించి ప్రయోగశాలలకు పంపారు. గ్రామాల్లో నిర్మించిన ఓవర్ హెడ్ మంచి నీటి ట్యాంకులు నింపే క్రమంలో పలుసార్లు విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయి. దీంతో నీటిసరఫరా నిలిచిపోతుంది. ఈ క్రమంలో మిషన్ భగీరథ నీరు ఉపయోగపడుతుంది. భగరీధ నీరు కూడా స్వచ్ఛతను కలిగి ఉండటంతో గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావడం లేదు. పలుచోట్ల పైప్ లైన్లు లీక్ అవడంతో నీరు వృధాగా పోతుంది. అధికారులకు తెలియపరచడంతో స్పందించి వెంటనే మరమ్మతులు జరిపిస్తున్నారు. దీంటి నీటి వృధాను అరికట్టగలిగారు. నిర్వహణలో లోపాలను సైతం అధికమిస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వేసవిలో కూడా సమీక్ష సమావేశాలు నిర్వహించి సక్రమనీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. నిర్వహణలో లోపాలు ఉంటే సరి చేశారు. దీంతో భగీరథ నీటి సరఫరాలో అడ్డంకులు తొలగాయి. ప్రజలకు కూడా భగీరథ నీటి సరఫరాపై నమ్మకాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నీటి పరీక్షల నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపడంతో ఫలితాలు వెలువడగానే ప్రజల అనుమానాలు నివృత్తి కానున్నాయి.

# నూతన నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు

*తుంగతుర్తి,ఆగష్టు 23 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలో ఉన్నటు వంటి పోలీస్‌స్టేషన్‌లో నూతన భవన నిర్మాణం చేపడు తుండగా అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు డీఎస్‌పీ రవిలు నూతన భవనాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ పాత భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన పనులను త్వరగా పూర్తి చేయాలని సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడు కొండల్‌కి సూచించారు. నిర్మాణానికి ఉన్నటు వంటి వనరులను ఉపయో గించుకొని తక్కువ సమయంలోనే పనులను ఏర్పాటు చేసుకో వాల్సి ందిగా తెలిపారు. ఈ కార వ్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హోంగార్డులు ఉన్నట్లు తెలిపారు.



# మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగష్టు 23 ప్రభాతవార్త*

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి మరోసారి అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన అన్నెమనోఇ లింగస్వామి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెదంఆడు. లింగస్వామి కుమార్తె వివాహం కోసం తనవంతుగా సమకూర్చిన రూ.50 వేల ఆర్థిక సహాయంను శుక్రవారం జరిగిన వివాడ వేడుకల్లో నూతన వధు వరులను ఆశీర్వదించి అందజేశారు.

# వార్త కథనానికి స్పందన

## ఎత్తుకెళ్లిన అద్దాలను తిరిగి అమర్చారు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగష్టు 23 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురంలోని ప్రమాద కారిగా మారిన మూల మలుపు వద్ద ప్రమాదాలను నివారించేందుకు గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ గురుజీ ఆధ్వర్యంలో కల్కి మిషన్ సహాకారంతో ఏర్పాటు చేసిన అద్దాలను ఇటీవల గుర్తు తెలియని దుండగులు అపహారించుకెళ్లారు. ఈ వార్తను తెలుగు జాతీయ దినపత్రికలో ప్రత్యేక కథనం రావడంతో వెంటనే తీసుకెళ్లిన వారే తిరిగి యధా స్థానంలో అమర్చి వెళ్లిపోయారు. తిరిగి అమరి్చన అద్దాలు కొద్దిగా డ్యామేజ్ అయి ఉండటంతో తిరిగి అవే అద్దాలను అమర్చారని ప్రజలు వాపోతున్నారు.

# క్లాసిక్ రెస్టారెంట్ మీద ఆకస్మికంగా తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారిణి స్వాతి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*





వి.జ్యోతిర్మయి, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నల్గొండ ఆదేశాల ప్రకారం నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిణి పి.స్వాతి శుక్రవారం నల్లగొండ పట్టణంలోని క్లాసిక్ రెస్టారెంట్ మీద వచ్చిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు అనుమానిత ఆహార పదార్థాల శాంపిల్స్ ను సేకరించి ప్రయోగశాలకు పంపిస్తామని తెలపడం జరిగింది. ఆహార పదార్థాలలో రంగులు హానికరమైన కెమికల్స్ ను ఉపయోగించరాదని హోటల్ యజమాన్యంను హెచ్చరించడం జరిగింది. లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రతి ఒక ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సూచించారు. నాణ్యతలేని శుభ్రత పాటించని పలు దుకాణాల వారికి ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ చట్ట ప్రకారం షెడ్యూల్ 4 కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ ప్రకారం పలు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇదే హోటల్ నందు ఇటీవల కాలంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జరిపిన దాడులలో ఫుడ్ శాంపిల్స్ లిఫ్ట్ చేసి ల్యాబ్‌కు పంపించగా అందులో కల్తీ అని నివేదికలలో నిర్ధారించి రిపోర్ట్ పంపించడం జరిగింది. కావున రిపోర్టు ఆధారంగా వారి మీద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుంది.

# స్నేహమంటే ఇదేరా ...!

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ పట్టణానికి చెందిన వేముల లక్ష్మయ్య చిన్న కుమారుడు రైల్వే పోలీస్ కానిస్టేబుల్ వేముల నరేష్ ఇటీవల మరణించాడు. శుక్రవారం వేముల నరేష్ దశదినకర్మ సందర్భంగా తన 2004-2005 సంవత్స రంకు చెందిన మిత్రులు నరేష్ కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాం కల్పించి, ఆర్థిక సహాయంగా రూ.1,08,000 అందజేశారు. వేముల నరేష్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకున్నారు. ఇది చూపిన పలువురు స్నేహం యొక్క గొప్పదనం చాటుకున్నారని కొనియాడారు. స్నేహమంటే ఇదేరా అని కితాబు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కునపూరి శ్రీశైలం, బసోజు బాలాచారి, రచ్చ ఆనంద్, బొడిగె రాజు, మిర్యాల అశోక్, మాల్గ కృష్ణ, పాండు, బొడిగె లింగస్వామి, కిరణ్, ఉపేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ వద్దు.ఓపిఎస్ ముద్దు..నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన

మిర్యాలగూడ, అగస్టు 23 ప్రభాతవార్త

ఉపాధ్యాయ, ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతీసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) రద్దును కోరుతూ జీవో నెంబర్ 28 కాపీలను శుక్రవారం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో దగ్ధం చేశారు. మద్యాహ్న భోజన విరామ సమయంలో ఇరిగేషన్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తదితర పాఠశాలల ఎదుట ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్సి పునరుద్దరించాలని కోరుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగ నిర్వహణ జీవిత కాలంలో తమ మూలవేతనంలో మినహా.యించుకున్న పైకంతో సమానంగా ప్రభుత్వంఅంతే మొత్తం పైకం జమ చేసి ఉద్యోగ విరమణ అనంతరం అ ఉద్యోగి జీవిత కాలానికి పెన్షన్ అమలు చేసేదన్నారు. దాన్ని రద్దు చేస్తూ అనాటి కేంద్రప్రభుత్వం జీవో నెంబర్ 28తో సిసిఎస్ విధానాన్ని రద్దు చేయడం శోచనీయమన్నారు. ఈ



కార్యక్రమంలోసిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంఘం సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్,సివిల్ సప్లయ్ అర్ఐ సురేందర్‌సింగ్,ఎఇఇ మాలు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, సైదులు, సుధాకర్, అలీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు ఆగష్టు 23 ప్రభాతవార్త

స్థానిక దుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.,

## హేమ్లతండాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

మేళ్లచెరువు ఆగష్టు 23 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండా, కప్పలకుంటతండా, రాగాపురం గ్రామాలలో శుక్రవారం గ్రామ పంచాయితీలు, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను, స్థలాలను, లే అవుట్లను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్థలాలను, లే అవుట్లను క్రమబద్ధీకరణ పరిచేందుకు శ్రద్ధగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, గ్రామ పంచాయితీ కార్యదర్శులు కనిశెట్టి నాగేంద్రబాబు, కొత్త ఉపేందర్, బాబాతోపాటు పలు శాఖల సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు అందరూ సహకరించాలి

త్రిపురారం,23ఆగష్టు,ప్రభాతవార్త:




మాదక ద్రవ్యాలు గంజాయి నిర్మూలనకు అందరూ సహకరించాలని తహ సీల్దార్ గాజుల ప్రమీల, ఇన్చార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి,ఎపిఎం అశోక్ కుమార్‌లు అన్నారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శేఖర్‌రెడ్డి సూచనలతో శుక్రవారం స్థానిక స్వయం సహాయక సంఘ మహిళలతో కలిసి స్త్రీశక్తి భవనం నుండి మండల ప్రధాన కూడలివరకు గంజాయి నిర్మూలన ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వినియోగం, విక్రయం,అక్రమ రవానా వల్ల కలిగే దుష్ప్రయోజనాలను వివరించి ,మహిళలకు వీటి పట్ల అప్రమత్తంగా వ్యవహరించి వీటి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో ,సామాజిక బాధ్యతతో గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు మంగమ్మ,సిసిలు దేవ్‌సింగ్,మురళి,హేమనాయక్,మండల మహిళ సంఘాల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## సిపిఎస్ వద్దు ...ఓపిఎస్ ముద్దు

### జివో కాపీల దగ్ధం

త్రిపురారం,23ఆగష్టు,ప్రభాతవార్త:



ఉపాద్యాయ ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బ తీసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దును కోరుతూ జివో నెంబర్ 28 కాపీలను శుక్రవారం ఉద్యోగ ఉపాద్యాయ సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో మద్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాద్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరించాలని కోరుతూ పిఆర్‌టియు మండల అధ్యక్షులు సత్యనారాయణ, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్‌లు మాట్లాడారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగ నిర్వహణ జీవిత కాలంలో తమ మూల వేతనంలో మినహాయించుకున్న పైకంతో సమానంగా ప్రభుత్వం అంతే మొత్తం పైకం జమ చేసి ఉద్యోగ విరమణ అనంతరం ఆ ఉద్యోగ జీవిత కాలానికి పెన్షన్ అమలు చేసేదన్నారు. దాన్ని రద్దు చేస్తూ ఆనాటి కేంద్ర ప్రభుత్వం జివో నెంబర్ 28తో సిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి పాత పెన్సన్ విధానాన్ని రద్దు చేయడం శోచనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,ఉపాద్యాయుల సైదయ్య,శ్రీనివాస్, నరేందర్, శ్రీను,తిరుపతమ్మ,విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో:సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్‌ని పునరుద్దరించాలని కోరుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు వెంకటయ్య, పుట్ట గోపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలి

త్రిపురారం,23ఆగష్టు,ప్రభాతవార్త:




మహిళలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయ కర్త డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు అన్నారు.ఎస్సీ ఉప ప్రణాళిక పథకం కింద శుక్రవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు మిషన్‌ల ద్వారా అందుబాటులో ఉన్న నూతన విధానాలు,మోడలింగ్ ద్వారా కుటుంబ పోషణలో అదనపు సహాయం పొందవచ్చున్నారు.దత్తత గ్రామాలైన అనుముల మండలం వెంకటాద్రిపాలెం,కుసాయిపల్లి గ్రామాల మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్, రాములమ్మ,పల్లవి, రజిని, తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అర్హులందరిని ఓటరుగా నమోదు చేయాలి

### -మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు



మిర్యాలగూడ, అగస్టు 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని 18ఏండ్లు నిండిన వారందరిని ఓటర్లగా నమోదు చేయాలని మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు కోరారు. శుక్రవారం స్థానిక కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బూత్ లెవల్ అఫీసర్స్, బూత్ లెవల్ సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణలో పాల్గొని మాట్లాడారు. అధికరణ 324,325,326 ఎన్నికల నియమావళిని అనుసరించి 01/(01/2025 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. సిబ్బందిక్షేత్రస్థాయిలో తిరుగుతూ ఫామ్ 6,7,8లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిటి కల్పన, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు గుడిపాటి కోటయ్యాయాదవ్, పోలేబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, చింతకాయల రామచంద్రు, అర్ఐలు సత్యనారాయణ, రామకృష్ణ, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న గదుల్లో తరగతులు నిర్వహించవద్దు

### -మిర్యాలగూడ ఎంపిడిఓ శేషరిగిశర్మ



మిర్యాలగూడ, అగస్టు 23 ప్రభాతవార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల్లో తరగతులు నిర్వహించవద్దని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషరిగిశర్మ అన్నారు.జిల్లా పాలనాధికారి అదేశాల మేరకు శుక్రవారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి శిథిలావస్థలో ఉన్న తరగతి గదులనుపరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాల పరిధిలో నాలుగు తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయని, వాటిని విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా, నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనంలోకి వారిని మార్చాలన్నారు. అదే విధంగా పాఠశాల అవరణవర్షం నీటితో నిండిపోయిందని గ్రామపంచాయతీ సిబ్బందితో నీటి నిలువలను తొలగిస్తాన్నారు. మండల పరిధిలోని శిథిలావస్థలో ఉన్న పాఠశాలలపై కప్పు పెచ్చులు ఉండడం, తరగతి గదులు బలహీనంగా ఉండడంతో పాటు, ప్రహరీగోడ, విద్యుత్ స్తంభాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా చూడాలన్నారు.అయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్‌లున్నారు.

# కెజిబివిలో ఘనంగా అంతరిక్ష దినోత్సవం



పెన్‌పహాడ్,23ఆగస్టు,(ప్రభాతవార్త):

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో విజయవంతంగా చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి కెజిబివి ప్రత్యేక అధికారి ఆసియా జబీన్ అధ్యక్షత వహించగా, ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త చెరుకుపల్లి వెంకటరమణ పాల్గొని మాట్లాడారు.చంద్రయాన్-3 మిషన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఇస్రో చేపట్టిన ఆదిత్య ఎల్-1,గగన్‌యాన్ వంటి అనేక కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా మానవాళికి ఉపయోగ పడే అనేక ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు.విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు.ఎంఈవో నకిరేకంటి రవి మాట్లాడుతూ మండల విద్యాశాఖ పక్షాన జాతీయ అంతరిక్ష దినోత్సవాన్నిఘనంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు చేశామని,అందులో భాగంగానే శాస్త్రవేత్త వెంకటరమణను ఆహ్వానించి,విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదునుపెట్టి ఇస్రో చేపట్టబోయే భవిష్యత్తు కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా బృందం,కెజిబివి టీచింగ్‌స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు



పెన్‌పహాడ్,23ఆగస్టు,(ప్రభాతవార్త):

ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టిఎస్ సిపిఎస్ ఈయు సంఘం జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు విధులకు హాజరై భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు.ప్రసాద్ మాట్లాడుతూ 1సెప్టెంబర్ 2004 తరువాత నియామకం కాబడిన ఉద్యోగ ఉపాధ్యాయులను సిపిఎస్ విధానంలోకి నాటి ఏపి ప్రభుత్వం తీసుకువచ్చిందని,నాటినుండి సిపిఎస్‌యు సంఘం నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎన్నో ఉద్యమాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చిందని, దాని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఈ విధానం కొనసాగడం,కొనసాగకపోవడం రాష్ట్రాల నిర్ణయంపై ఉంటుందని స్పష్టంగా తెలియజేశారని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై నిర్ణయం తెలియజేయాలని కోరారు.ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని కొనసాగింపుగా ఇచ్చిన జివో నెంబర్ 28 తీసుకువచ్చిన రోజైన ఆగస్టు 23ను బ్లాక్ డేగా పరిగణిస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జంజనం వెంకటేశ్వర్‌రావు, ఎంపివో సంజీవయ్య,పర్యవేక్షకులు శ్రీనివాస్,సంపత్‌కుమార్,మహేష్,సతీష్,జానకిరాములు, దివ్యభారతి, నాగరాజు, హృదయ్,మోక్షిత్, వెంకన్న,మండల సిపిఎస్ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆప్టిమస్ కంపెనీపైన చర్యలు తీసుకోవాలి: దాసరి



ప్రభాతవార్త బొమ్మలరామారం:

మండలంలోని రామలింగంపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఆప్టిమస్ కంపెనీపైన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కంపెనీల నుండి వస్తున్న విష రసాయన పదార్థాల వల్ల రంగాపురం చెరువులో చనిపోయిన చేపల మత్స్య కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని, విష కాలుష్య పదార్థాల వల్ల ప్రజలకు నష్టం కలిగించే ఈ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కంపెనీ ముందు ధర్నా చేసి అనంతరం దాసరి పాండు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు ఆప్టిమస్ కంపెనీ విష కాలుష్య పదార్థాలతో ఈ ప్రాంత ప్రజలకు నష్టం జరిగిన కానీ పట్టించుకోవడంలేదని, ఆప్టిమస్ కంపెనీలో మెడిసిన్ లిక్విడ్ సంబంధించిన కెమికల్ తయారవుతున్నదని, ఈ విష పదార్థాల గ్రామాలకు వదలడం వల్ల చెరువులల్లోకి వెళ్లి అదేవిధంగా గ్రౌండ్ వాటర్ కూడా కలుషితమై ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారూ అని మూగజీవులు చనిపోయినాయని వృద్ధులు, చిన్నపిల్లలు, ప్రజలు, కాళ్ల చేతులు వంకర బోతున్నాయని, ఒకపక్క నీటి కాలుష్యం అయితే మరోపక్క గాలి కాలుష్యం కూడా పెరిగిందని, ప్రజలు అనేక సార్లు అధికార దృష్టికి తీసుకెళ్లిన గాని పట్టించుకోవడంలేదని, యాజమాన్యం అధికారులను పక్కదో పట్టిస్తూ కాలుష్యం లేదంటూ చెడు కాలుష్యం వాటా లేదంటూ రిపోర్ట్ తీసుకొచ్చి ప్రజలను భయపెట్టిస్తున్నారని అన్నారు. రామ లింగంపల్లి రంగాపురం ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న అనేక గ్రామ ప్రజలు ఈ కంపెనీ విష కాలుష్య పదార్థాల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆప్టిమస్ కంపెనీపైన చర్య తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీశైలం,దేశెట్టి సత్యనారాయణ, నరసింహ, పున్నమ్మ, మంగ, పండుగ భారతమ్మ, బోదాసు నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు హామీని అమలు చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:

వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని, ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు మండలం, పాటిమట్ల గ్రామంలో గ్రామీణ శ్రామికుల సర్వే నిర్వహించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ.. రెక్కల కష్టం మీద ఆధారపడి రోజుకు 8 గంటల నుండి 10 గంటల వరకు ఎండనక వాననక శ్రమిస్తున్న వ్యవసాయ కార్మికులకు రోజు వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, పాటిమట్ల గ్రామ శాఖ కార్యదర్శి రాచకొండ కనకయ్య, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, గ్రామ సభ్యులు కురిమేటి సోమయ్య, దొండ యాదయ్య, మల్లయ్య, రామచంద్రం, చల్ల యాదయ్య, చింత సోమయ్య, తాళ్లపెల్లి లక్ష్మమ్మ, లక్ష్మారెడ్డి, గ్రామ వ్యవసాయ కార్మికులు వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

మోతె,23ఆగస్టు,(ప్రభాతవార్త):



నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి పథకం నిలుస్తుందని అత్యవసర సమయాల్లో భరోసాను నింపుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన గన్నారపు వెంకట్‌రెడ్డి,షేక్ ఖాసీం,గునగంటి వెంకటమ్మలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ జానపద సంబరాలు జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 24 నుంచి 26 వరకు మూడు రోజులపాటు జరిగే తెలంగాణ జానపద కళాకారుల సంబరాలను జయప్రదం చేయాలని సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ అన్నారు. సంబరాలను జయప్రదం చేయాలని కోరుతూ శు క్రవారం గాంధీపార్క్ నుండి ఇందిరా చౌక్ వరకు కళాకారులు వివిధ వేషధారణలతో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించే వివిధ రకాల ప్రదర్శనలను చూసి అభినందించాలని ఆయన కోరారు. ప్రతిరోజు 7గం.ల నుండి ఈ ప్రదర్శనలను సాయిబాబా కళ్యాణ మండపంలో ప్రదర్శించడం జరుగుతుందని, కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం జరిగిన రాళ్ల దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శుక్రవారం పరామర్శించారు. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, దండుగుల యాదగిరి, నాయిని కృష్ణలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పాలకుర్తి రాజయ్య, అశోక్ రెడ్డి, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలి

## సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలో వివిధ కార్యాలయాల్లో పనిచేసే ఉన్నతాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించి ఆయా పనుల కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చచేశారు. మండలంలో రుణమాఫీ కానీ వివిధ గ్రామాల రైతులు ఫిర్యాదు చేయటానికి గుండాల రైతు వేదికకకు వద్ద వచ్చి తాళం వేసి ఉండటంతో 11 గంటల వరకు ఎదురు చూశామని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు ఫోన్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారతో మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ పనిచేసిన మండల వ్యవసాయ అధికారి బదిలీపై వెళ్లిపోగా, ప్రస్తుతం కొత్తగా వచ్చిన వారు, రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదుల కోసం ప్రకటించిన నోడల్ అధికారి విధుల్లో చేరలేదని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫన ఇండియా, వ్యవసాయ పరపతి సహకార సంఘం, గ్రామీణ వికాస్ బ్యాంక్, మొదలైన అన్ని బ్యాంకులు మండల కేంద్రంలో ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాల్లోని రుణమాఫీ కానీ



రైతులు గుండాల రైతు వేదిక వద్దకు వచ్చేసరికి ఏఈవో క్రాంతి కుమార్‌పై పనిభారం పెరిగిందని వివరించారు. రవాణా సౌకర్యాలు సరిగా లేని మారుమూల గుండాల మండల అన్నదాతల కష్టాలను అర్థం చేసుకొని మండలంలో అన్ని క్లస్టర్లల్లో పనిచేసే వ్యవసాయ సిబ్బందిని మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల పట్టాదారు పాసుబుక్కులు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులలోని సాంకేతిక లోపాలను సంబంధిత శాఖ అధికారులు సరిచేసి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కొండపైన నిరసన

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్ స్వామివారి యొక్క ప్రతిష్టను పవిత్రతను దెబ్బతీసినందుకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో నల్ల బాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్రే ప్రవీణ్, సత్యం మాట్లాడుతూ.. కొండపైన రాజకీయం చేయడం సిగ్గుచేటు, ఎందుకంటే బీఆర్ఎస్ పెద్ద నాయకులు వచ్చి స్వామివారి దగ్గర ప్రమాణం చేయడమేంటి, దాన్ని కాంగ్రెస్ వాళ్లు శుభ్రం చేయడమేంది, ఈ విషయంలో ఈవో ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. మీ రాజకీయ శపదాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిని ఎంచుకోవడం, భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమే కాబట్టి దేవాలయ విషయంలో పవిత్రతను దెబ్బతీసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తే మున్ముందు బుద్ధి చెప్ప తప్పదు అని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, గజం సంతోష్, బీజేవైఎం అధ్యక్షులు బోడా బుచ్చి బాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్, సీనియర్ నాయకులు భువనగిరి శ్యామ్, రంగా సత్యం, దొమ్మట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

*కొండమల్లేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న ఓపెన్‌స్కూల్ పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25వ సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లలో ప్రవేశం కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనవని అన్నారు. చిన్న వయస్సులో అనేక ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరమైన వారు, నిర్లక్ష్యంతో చదువుకు దూరమైన వారు తిరిగి చదువుకోవడానికి ఓపెన్ స్కూల్ నుంచి అవకాశం అని అన్నారు. కొండమల్లేపల్లి పరిసర ప్రాంతంలోని వయోజనులు చదువు మానేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నేనావత్ జాన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనా న్నరు.

## ఆరుట్ల రాయచంద్ర రెడ్డి వర్ధంతని జయప్రదం చేయండి

*రాజాపేట ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నాయకులు ఆరుట్ల రామచంద్రారెడ్డి 39వ వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. శుక్రవారం రాజాపేటలో వర్ధంతి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 26న కొలనుపాక పార్టీ కార్యాలయంలో జరిగే వర్ధంతి సభకు మండల పార్టీ సమితి సభ్యులు ప్రజా సంఘాల బాధ్యులు, కమ్యూనిస్టులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కరుణాకర్, దయ్యాల సిద్ధులు, గొల్లూరు రాములు, గొడుగు నరసింహ, మూల పోచయ్య పాల్గొన్నారు

## పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ కనెక్షన్ అందించిన డీటీసీఎస్ శ్రీనివాస్

*కొండమల్లేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సెలెక్ట్ చేసింది. అమ్మ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ప్రక్రియ ప్రారంభం అవుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ పౌరసరఫరాల శాఖ ఆదేశానుసారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డీటీసీఎస్ హనుమంత శ్రీనివాస్ గౌడ్, పెద్దవూర డీటీసీఎస్ ముక్తార్‌తో కలిసి నూతన గ్యాస్ సిలిండర్, రెగ్యూలేటర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు నాయక్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడ కోసం గ్యాస్ కనెక్షన్ అందించామని తెలిపారు. వారి వెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## విద్యార్థులకు నోటు పుస్తకాలు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్‌లో చదువుతున్న విద్యార్థులకు షిరిడి సాయిబాబా సంస్థ ట్రస్ట్ వెంకటేశ్వర నగర్ హైదరాబాద్ మౌలాలికి చెందిన కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ సెక్రెటరీ రాజారావు, ట్రెజరర్ వీరభద్రరావులు 135 మంది విద్యార్థులకకు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ, సామాగ్రిని శుక్రవారం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, గ్రామస్తులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిటిఐ ట్రైనింగ్‌లో ఇంజ మహేష్

*రాజాపేట ప్రభాతవార్త:*




హైదరాబాదులోని విద్యుత్ శాఖలో జరుగుతున్న ప్రమాదాలను, విద్యుత్ శాఖలో ఆపరేటర్‌గా పనిచేస్తూ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఎర్రగడ్డలో జరిగే సిపిటిఐ ట్రైనింగ్‌కు ఐఎన్టియుసి-327 భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిండ్ ఇంజ మహేష్, ఆలేరు సెక్షన్ లీడర్ బాలకుల అమరేందర్‌లు పాల్గొన్నారు.

## సట్టు కనకేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

*రాజాపేట ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ సోదరుడు సట్టు కనకేష్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని శుక్రవారం ఆలేరు మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర రెడ్డి, ముల్లగూడెం మాజీ సర్పంచ్ గొడుగు రాజు, కొండేటి చెరువు మాజీ సర్పంచ్ చెరుకు విజయ కనకయ్య పాల్గొన్నారు.



# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని వ్యవసాయ కారి ్మక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు, తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డిలు అన్నారు. శు క్రవారం ఈ విషయమై స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఆగష్టు 15 నాటికి రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, కానీ రేషన్ కార్డు నిబంధన, రుణాలు లక్షకుపైగా ఉంటే మాఫీ కాదని, పేర్లు తప్పుగా ఉన్నాయని రక రకాల కారణాలతో వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక, కొత్తరుణాలు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయ సీజన్ మొదలైనా రైతుబంధు విడుదల చేయలేదని రైతులు తమ వద్దవాపోతున్నారన్నారు. ప్రభుత్వం రైతుల బాధలను గుర్తించి రుణం తీసుకున్న రైతు ఎవరైనా ఏ పేరు మీద రుణం తీసుకున్నారో ఆ పేరు మీదే ఎటువంటి షరతులు



లేకుండా రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, ప్రజా సంఘాల నాయకులు వట్టెపు సైదులు, భూక్య పాండునాయక్, మాలోతు బాలునాయక్, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చిన్నం వీరమల్లు, రేపాకుల వెంకన్న, గణపవరపు శ్రీనివాస్, గుండు సైదులు, మాదవరావు, పంగా వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు జిలకర రామస్వామి లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ విరాళం గా అందజేసిన నోటు పుస్తకాలను సుమారు 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ బాలల చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని అన్నారు. బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని కోరారు. విద్యార్థులకు కావలసిన మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తే చదువులో అద్భుతాలు చేసి చూపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




ప్రధానోపాధా ్యయులు సత్యనారాయణరెడ్డి, క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ సభ్యులు చిత్రం విశ ్వనాథ్, కర్రి సతీష్‌రెడ్డి, తకె ్కళ్ల నాగార్జున, ఉపాధ్యాయినీ ఉపాధా ్యయులు, అంగన్వాడి టీచర్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఆ సంఘం నాయకులు కోరారు. శు క్రవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెకి ్నషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు రూ.100 కోట్లతో ఏర్పాటు చేయాలన్నారు. పేరు నమోదు చేసుకున్న ఎలక్ట్రికల్ కార్మికుడు మృతి చెందితే ఇచ్చే మొత్తాన్ని రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. కార్మికుల ప్రమాద బీమా రూ.1 లక్ష నుంచిరూ. 5లక్షలకు పెంచాలని కోరారు. కార్మికుల పెళ్లి కానుక, వెటర్నటి బెనిఫిట్స్ రూ.30 వేల నుండి రూ.50 వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వం యొక్క ఇం దిరమ్మ ఇండ్లను కార్మికులకు అందించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, మండల అధ్యక్షులు వై.సైదారావు, కార్యదర్శి ఎం.సైదులు, నాయకులు నరేష్, కోటయ్య, రాతికింది వీరబాబు, రవి, మల్లయ ్య, ఆర్.శ్రీనివాసచారి, జడ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ టీం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలతోపాటు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను, పలు అంగన్వాడి కేంద్రాలను స్టేట్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పారిశుద్ధ్యం, విద్యార్థులకు అందిస్తున్న భోజనం మొదలైన విషయాలను తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వసతులు, భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డి ఎం.ప్రభాకర్, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఎస్‌ఐ జంగయ్య, కోదాడ డిటిసిఎస్ ఎం.రామిరెడ్డి తదితరులున్నారు.



## మున్సిపాలీ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే, పారిశుద్ధ్యం చర్యలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 6, 7, 19 వార్డులలో ఫీవర్ సర్వేతోపాటు సీజనల్ వా ్యధులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించి ఈ సందర్భంగా దో మల నివారణ కొరకు గ్లైకోసెట్ టెమోపాస్ ద్రావణాలను పిచికారీ చేసి అలాగే ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యాకూబ్ పాషా, సిబ్బంది నాగిరెడ్డి, ఆశ కార్యకర్తలు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## శ్రీవిజయదుర్గ ఆలయంలో శ్రావణమాస పూజలు

నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో శ్రావణమాసం మూ డవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు అవ ్మవారిని ప్రత్యేక అభిషేకము, అలంకరణ చేసి పూజా కార ్యక్రమాలను నిర్వహించారు. అత ్యధిక సంఖ్యలో భక్తులు శ్రావ ణమాస పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి పర్యవేక్షించారు.

## సిపిఎస్ రద్దు చేయాలని నిరసన

నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త



కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపిసి అమలు చేయాలని డిమాండ్ ,చేస్తూ శు క్రవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు నలబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో అధ్యాపకులు ఎం.సైదులు, కె.ప్రణతి, కె.శ్రీనివాస్, వి.శ్రీనివాస్, వెంకన్న, నరసింహాచారి, నరేందర్, సునీత, అంజయ్య, ప్రసాద్, గణేష్, వీరు, దుర్గయ్య, వెంకన్న, ఖాన్, బేగం తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొనగా ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, కెఎల్.నరసింహారావులు మద్దతు ప్రకటించారు.

## ఈనెల 30నుండి మండల స్థాయి క్రీడా పోటీలు

**- మండల విద్యాధికారి చత్రునాయక్**

నేరేడుచర్ల ఆగష్టు 23 ప్రభాతవార్త

ఈనెల 30 నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి బాల, బాలికల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి చ త్రునాయక్ తెలిపారు. శు క్రవారం ఎంఆర్‌సి భవనంలో క్రీడల నిర్వహణపై నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అండర్ -14, అండర్- 17 బాల, బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ ్స క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న బాలికలకు, 31న బాలురకు స్థానిక రామాపురంలోని బిసి గురుకుల పాఠశాలలోసంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయు లు బట్టు మధు, ఇంజమూరి కాటయ్య, కొండా లింగయ్య, ఎస్సీఎఫ్ అధ్యక్షులు యాదగిరి, కార్యదర్శి ఏసుపాద ం, వ్యాయామ ఉపాధ్యాయులు బాస్కర్, శ్రీనివా స్, సుభాషిణి, సునీత, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి కంచర్ల భూపాల్‌రెడ్డికి లేదు

**ఓటమితో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడువ్యక్తిగత విమర్శలు చేస్తే ఉరికిచ్చి కొడతాంకంచర్ల భూపాల్‌రెడ్డి తన భాషను మార్చుకోకపోతేతీవ్ర పరిణామాలు**

**బిఆర్ఎస్ ప్రభు త్వంలో ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదు**

**గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టిన బుద్ధి రాలేదు**

**గుమ్మల మోహన్‌రెడ్డి**



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి లేదని నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్, నల్గొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పీటీసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆయన చేసిన వ్యక్తిగత విమర్శలను తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మరోసారి వ్యక్తిగత దూషణలు చేస్తే కంచర్ల భూపాల్‌రెడ్డిని ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు అదేవిధంగా క్లాక్ టవర్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో కంచర్ల భూపాల్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై నోటీ దురుసుతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడని ధ్వజమెత్తారు. నల్గొండ పట్టణంలో అక్రమంగా కట్టిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం సంగతి ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు, ధర్నాలు చేసుకునే హక్కు ఉంటుంది కానీ స్థాయిని మరిచి మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే బట్టలూడదీసి కొడతామని స్పష్టం చేశారు. అధికారంలో లేనప్పుడు కూడా తాము ప్రజల పక్షాన పనిచేస్తూ ఏలాంటి కేసులకు భయపడలేదని పేర్కొన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు సొంత ఖర్చులతో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న మంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కంచర్ల భూపాల్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని పేర్కొన్నారు. ఒక్క రోడ్డు వేసి మొత్తం అభివృద్ధి వేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆరోపించారు. నల్గొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు వేయించింది.. సబ్ స్టేషన్లు నిర్మించింది.. కాలువలు నిర్మించింది మంత్రి కోమటిరెడినడ వెంకటరెడ్డి అని స్పష్టం చేశారు. గతంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపిగా, ఇప్పుడు మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ నియోజకవర్గంలో రోడ్ల కోసమే రూ.350 కోట్లు కేటాయించాడని అన్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడని పేర్కొన్నారు. కంచర్ల భూపాల్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మంత్రి కోమటిరెడ్డిపై నోటికి వచ్చినట్లు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నాడని మరోసారి ఇదేవిధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్ల మెజార్టీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించి భూపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పిన ఇంకా సిగ్గు రాలేదని విమర్శించారు. ఆయన నోటి దురుసు వలన ప్రజలు ఎంతోమంది పార్టీ నేతలు దూరమైన ఇంకా తన వైఖరి మార్చుకోలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ గుండాలు, రౌడీలు అంటూ సంబోధిస్తున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఘర్షణలు చోటు చేసుకున్న దాఖలాలు లేవని స్పష్టం చేశారు. కంచర్ల భూపాల్‌రెడ్డి తన నోటి దురుసుతో అందరిని దూరం చేసుకున్నాడని పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకోని కక్షపూరితంగా ఎందరినో కొట్టించాడని విమర్శించారు. ప్రజల చీత్కారానికి గురైన కంచర్ల ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని తేని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ ఎంపిపి మనిమద్దె సుమన్, కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, ఏర్పుల రవి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, వంగాల అనిల్‌రెడ్డి, గురిజ వెంకన్న, నాగేశ్వరరావు, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, వెంకన్న, గణేష్, మామిడి కార్తీక్, పోలే జయకుమార్, గిరి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలపైన బిఆర్ఎస్ చిల్లర దాడిని ఖండిస్తున్నా

**కాంగ్రెస్ కార్యకర్తలపైన బిఆర్ఎస్ చిల్లర దాడిని ఖండిస్తున్నా**

**-పాలాభిషేకం చేయడానికి వచ్చిన కార్యకర్తకు దాడి చేస్తారా**

**-పదేళ్ల కాలంలో ఎంతమందిపై దాడి చేశారో, ఎందరిని చంపాతో లిస్ట్ ఇస్తాం**

తిరుమలగిరి ప్రభాతవార్త:

తుంగతుర్తి గడ్డ తిరుమలగిరిలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేయడానికి వచ్చిన వారిపై బీఆర్ఎస్ చిల్లర దాడిని ఖండిస్తున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 35 వేల మంది రైతులకు రూ.401 కోట్ల 41 లక్షల 69 వేలు రుణమాఫీ చేస్తే తట్టుకోలేని బీఆర్ఎస్ నాయకులు ధర్నాలని రోడ్ ఎక్కడం పట్ల ప్రజలు ఈసండించుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు స్థానికంగా ఏఈఓలకు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టంగా చెప్పిన బీఆర్ఎస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని చెప్పారు. పదేళ్ల పాలనలో తుంగతుర్తిలో వెలుగు అంజయ్య హత్య, పనిగిరిలో అల్లయ్య హత్య, పాల్వాయి నగేష్‌పై దాడి, యుగేందర్‌పై దాడి, అడ్డగూడలో దళిత మహిళపై పోలీసుల పైశాచికంతో లాకప్ డెత్, చిర్రగూడలో ఇసుక లారీలు అడ్డుకున్న మహిళలపై పోలీసులతో దాడి, వీటిపైన ఒక్కరోజైనా అప్పటి ఎమ్మెల్యే నాయకులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఈ కేసులపైన, దొంగ నోట్ల కేసు పైన విచారణ జరపాలని డీజీపీకి నేనే ఇస్తానని అన్నారు. అరాచక పాలన దాడులు, హత్యలు, మహిళలపై దాడులు చేయించిన చరిత్ర మీకు ఉందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజల మధ్యనే ఉంటానని చెప్పారు. అధికారంలోకి రానప్పుడు జగదీశ్వర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ ఆస్తులు ఎన్ని ఇప్పుడున్న ఆస్తులు ఎన్ని చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను, విద్యాసంస్థలను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. అధికారంలో ఉన్న విధంగా ప్రవర్తిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులుపైన, కార్యకర్తలపైన దాడులు చేస్తే ప్రజలు సహించరు తొక్కి నార తీస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, ఐలమల్లు సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, పాలకుర్తి రాజయ్య, మూల అశోక్ రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, కందుకూరు అంబేద్కర్, హఫీజ్, బత్తుల శ్రీను, ప్రియలత, రాము గౌడ్, ఫతేపురం సరిత, శ్రీలత, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# మంత్రి మీద ఆరోపణలు చేసే స్థాయి కాదు



తిరుమలగిరి ప్రభాతవార్త:

జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత గ్రామంలో ఏం చేయ చాలేదని పత్రికలలో ఆరోపణలు చేసే స్థాయి బిఆర్ఎస్ నాయ^కులది కాదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్ర యాద గిరి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామ ంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.. ఉత్తంక^మార్ రెడ్డి దేశానికి సేవ చేసిన వ్యక్తి అని తన సొంత నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన మంత్రి అన్నారు. కమిషన్‌లకు కక్కుర్తి పడి సంపాదన కోసం ఆరాటపడే వ్యక్తి కాదని, అది బిఆర్ఎస్ నాయకులు గుర్తు ఎరగాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని చెప్పారు. రుణమాఫీ రాని రైతులు ఏవో దగ్గరికి వెళ్లి వారికి దరఖాస్తు చేసుకున్నట్లయితే రుణమాఫీ చేస్తారని చెప్పిన బీఆర్ఎస్ నాయకులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని, రైతులు వీళ్ళ మాట నమ్మడం లేదని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ, నాయిని నర్సయ్య, కాల్ కృష్ణయ్య, వీరస్వామి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛలో సూర్యాపేట గద్దర్ గాన స్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ



తిరుమలగిరి ప్రభాతవార్త:

ఈనెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జరుగబోయే గద్దర్ గాన స్మరణ సభ పోస్టర్‌ను మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గాయకుడు గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బహుజన యుద్ధ నౌక డాక్టర్ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో గద్దర్ గాన స్మరణ సభ నిర్వహిస్తున్నమని గద్దర్ గాన స్మరణ సభను అధిక సంఖ్యలో గద్దర్ అన్న అభిమానునులు, కళాకారులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కడెం లింగయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, పత్తెపురం యాదగిరి, కందుకూరి ప్రవీణ్, పేరాల యాదగిరి, ఏపూరి యాకన్నా, దుస్సా రామూర్తి, కూనూరు రాజేందర్, పులుసు వెంకన్న, ముస్కు శ్రీను, వడ్డరి బ్రమ్మం, ముద్దంగుల యాదగిరి, కడియం శ్రీను, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి






## విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదు – ఎస్పీ

*నార్కట్‌పల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త*

మాదకద్రవ్యాలు, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, మాదకద్రవ్యాలు వంటి వ్యసనం బారిన పడితే జీవితంలో కోలుకోలేరని, వాటి బారిన పడకుండా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అన్నారు. శుక్రవారం మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కామినేని మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులకు నిర్వహించిన మాదక ద్రవ్యాల నిర్మూలన, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటి ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలో ఇటువంటి మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతూఉన్నామని, ఎవరైనా వాటి విక్రయాలు, సేవించడం వంటి విషయాలు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 8712670266కు సమాచారం అందించాలని , సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ 1997 నుండి అమల్లో ఉన్నందున ఎవరూ కూడా ర్యాగింగ్‌కు పాల్పడవద్దని, అటువంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ర్యాగింగ వంటి విషసంస్కృతికి దూరంగా ఉండాలని , ఈ విషయమై కేసు నమోదు చేస్తే వారి భవిష్యత్తు కోల్పోతారని అన్నారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలని కానీ వారిని ర్యాగింగ్‌తో వేధించకూడదని సూచించారు. మహిళలపై ఎటువంటి లైగింక వేధింపులకు పాల్పడినా జిల్లాలో పని చేస్తున్న షీటీమ్స్ లైంగిక వేధి ంపులు, ఈవ్ టీజింగ్‌లకు గురి అయినటువంటి వారు వెంటనే సమాచారం అదిస్తే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సోషల్ మీడియా మాధ్యమాలపైన ఫేస్‌బుక్, వాట్స్ ఆప్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటివల్ల బాధపడి ప్రాణాలు సైతం కోల్పోతున్నవారి జీవితాలను ఉదహరించి అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్, లోన్ యాప్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, ఏపికె ఫైల్, బెట్టింగ్ లాంటి వాటిలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 లేదా సైబర్‌క్రైమ్. జిఓవి. ఇన్ లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, సైబర్ క్రైమ్ డిఎస్‌పి లక్ష్మీనారాయణ, షీటీమ్ ఇంచార్జ్ సిఐ కరుణాకర్, నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా॥బాబా సాహెబ్ కాడగి, డెంటల్ ప్రిన్సిపల్ డా॥మహేశ్, అడ్మినిస్ట్రేటివ్ డా॥రంగారావు, అకడమిక్ డా॥సుధార్ బాబు, మెడికల్ సూపరింటెండెంట్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో నేస్తం ఈ గోపాలమిత్ర

### శభాష్ శ్రీను అంటున్న రైతన్నలు



**కట్టంగూర్,ఆగస్టు 23,ప్రభాతవార్త** తమ పశువులకు ఏ ఆపద ఉందని సమాచారం అందినా వెంటనే స్పందించి క్షణాల్లో అక్కడకు చేరుకుంటాడు ఆ గోపాలమిత్ర. వివరల్లోకి వెళితే మండలకేంద్రానికి చెందిన చెరుకు శ్రీను గోపాలమిత్రగా పనిచేస్తూ మండలంలో ఏమారుమూల ప్రాంతంలోనైనా ఏ రైతు తమ పశువుల ఇబ్బంది ఉందని సమాచారం తెలియజేస్తే వెంటనే క్షణాల్లో అక్కడకు చేరుకుని పశువులకు వైద్య సేవలను అందిస్తాడు. శుక్రవారం మండలంలోని పెరిందేవిగూడెంనకు చెందిన రైతు రాచకొండ బిక్షం గేదెకు పాముకాటు వేయడంతో సమాచారం అందుకున్న వెంటనే చెరుకు శ్రీను అక్కడకు చేరుకుని గేదెకు చికిత్సను అందజేశాడు. అదేవిధంగా మల్లారంనకు చెందిన దాసరి కొండయ్యకు చెందిన దూడ ప్రాణాప్రాయస్థితిలో ఉండగా చికిత్సను అందించి మూగజీవాలకు సేవలందించాడు. ఈసందర్భంగా పలువురు రైతులు శ్రీను సేవానీరతిని కొనియాడుతున్నారు.

# సీసీఐడీ ప్రెసిడెంట్‌గా మోత్కూరు వాసి అజిత్

*మోత్కూర్ ప్రభాతవార్త:*



సమాజంలో జరుగుతున్న నేరాలు, లంచాల మీద పోరాడే భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన సీసీఐడీ అనే స్వచ్ఛంద సంస్థకు నేషన్ డాక్టర్ అజిత్ గట్టు తెలంగాణ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుపై పోరాటానికి నాకు అవకాశం కల్పించిన సీసీఐడీ డైరెక్టర్ అజయ్ కుమార్‌కి ధన్యవాదలు తెలిపారు. ఒక వేళ ఎవరైనా సంస్థలో చేరాలి అనుకుంటే 6303485714 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ఆర్వోఆర్ చట్టం ముసాయిదాపై చర్చావేదిక

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*




జిల్లాలోని సమీకృత కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధ్యక్షతన ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్నలతోకలిసి నూతన ఆర్వోఆర్ చట్టం-2024ముసాయిదాపై శుక్రవారం చర్చా వేదికగా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకరానున్న నూతన ఆర్వోఆర్ -2024చట్టం రూపకల్పనలో ప్రజలు, రైతులు రైతుసంఘాల నాయకులు, సీనియర్ అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలనుంచి అభిప్రాయ సేకరణకోసం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జనగామ ఆర్డీవో కొమురయ్య మాట్లాడుతూ భూముల రికార్డింగ్ అథారిటీ తహసీల్దార్లకు ఇవ్వానలి, అప్పీల్ అధికారాలు ఆర్డీవోలకు, రీ అప్పీల్ అధికారాలు కలెక్టర్‌కు ఇవ్వాలని, ఆపైన సివిల్ కోర్టునూ శ్రయించే విధంగా ఉండాలని సూచించారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని అందరూ స్వాగతించాలన్నారు. ఎంతో వేగంగా, సులభరీతిలో అయ్యేవిధంగా ఈ చట్టాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. తరిగొప్పుల తహసీల్దార్ చారి మాట్లాడుతూ పహాణీలు కచ్చితంగా ప్రింట్‌ఔట్ తీసుకొని పెట్టుకోవాలని, మ్యుటేసన్, సక్సెషన్ కేసులకు ఎలాంటి వసూళ్ల చేయకుండా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం వివిధ రంగాల ప్రజలు, రైతులు సామాజిక కార్యక్తలు తమ అభిప్రాయాలను వేదికలో మాట్లాడుతూ ఆర్వోఆర్ చట్టం ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణ చేయాలని, వివిధ మ్యుటేషన్లలో వేరుగా పడిన భూమిని విభజించాలని, మండలాల వారీగా రెవెన్యూ అధికారులు, సర్వేయర్లను నియమించాలని సూచించారు. చర్చావేదికలో పాల్గొన్న వారి సందేహాలకు విశ్రాంత తహసీల్దార్ శంకరయ్య, సంబందిత రెవెన్యూ అధికారులు సమాధానాలు తెలియచేశారు. చర్చావేదికలో అన్నిమండలాల తహసీల్దార్లు, ప్రజలు, రైతులు, రైతుసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, సీనియర్‌అధికారులు పాల్గొన్నారు.

# మాట తప్పిన హరీష్‌రావ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

*జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :*



రెండులక్షల రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాట తప్పిన హరీష్‌రావు ఇప్పటికైనా బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనని జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే హరీష్‌రావు గురువారం జనగామ చౌరస్తాలో జరిగిన ధర్నాలో ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్నమాట ప్రకారం రెండులక్షల రుణమాఫీ చేసి నిరూపించుకుందని, హరీష్‌రావు రాజీనామా చేయాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే తన పార్టీ కార్యకర్తలతో నాయకులతో దొంగతనంగా దొంగరైతు ధర్నా పెట్టారని విమర్శించారు. అసలైన రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తుంటే దొంగధర్నాలు, మాయమాటలతో హరీష్‌రావు పబ్బంగడుపుతున్నారన్నారు. రెండులక్షల రుణమాఫీచేస్తే హరీష్‌రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పి మాటతప్పారని, గుడిలో పాపపరిహారం చేసుకోని బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటప్రకారం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీని మూడు విడతలుగా చేసిందని, దీంతో రైతన్నలు సంబరాలు చేసుకుంటూ పాలాభిషేకాలు కూడా చేశారన్నారు. సాంకేతిక లోపాలు ఉంటే తప్ప రుణమాఫీ అందరు రైతులకు జరిగిందన్నారు. రైతుల మేలుచేయడం కోసమే ప్రత్యేక అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలియచేశారు. సమావేశంలో యర్రమల్ల సుధాకర్, కంచరాములు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన గొర్రె శరమంద కుటుంబానికి ఆర్థికసహాయంగా పోతుల రాములు యాదవ్ రూ.5వేలు అందచేశారు. ఈకార్యక్రమంలో కొక్కలకొండ బాబు, బుడిగ రామచంద్రం, కనకరాజు, భిక్షపతి, నీల పాపయ్య, నరసింగ బాలయ్య, నరసింగ ఎలెష్లేశ్, దత్తరపు లాజరు శ్రీపతి యాదగిరి, గొర్రె చంద్రం, గొర్రె దేవదాసు పాల్గొన్నారు.

# పాడి పశువులు, పెరటికోళ్ల పెంపకంతో అధిక దిగుబడులు

*రఘునాథపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :*



మహిళా సంఘాల పాడి పశువులు, అరటి కోళ్లపెంపకం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ఏపీఎం సారయ్య అన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కంచనపల్లిలోని ప్రియదర్శిని క్లస్టర్‌రైతు వేదికలో పాడిపశువు, పెరటికోళ్ల పెంపకంపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ అదనపు ఆదాయం పొందాలంటే జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు సంబంధించిన శిక్షణ ఆర్థిక వనరులను సంఘం ద్వారా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం సంఘంలో ఉన్న సభ్యులకు ఉచితంగా రెండురాల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిందన్నారు. ప్రమాదంలో ఏసంఘ సభ్యురాలైన మరణించినా ఆ సభ్యురాలు నామినికి రూ.10లక్షలు, సంఘంలో బ్యాక్ స్త్రీ నిధి అప్పు తీసుకొని ఏ సభ్యురాలు మరణం సంభవించినా ఆ సభ్యురాలు రెండులక్షల లోను భీమా వర్తిస్తుందన్నారు. అందుకుగాను ప్రతీ సభ్యురాలు తీసకున్న అప్పులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అశోక్, సీసీ సంపత్, వివో అధ్యక్షురాలు లలిత, నిర్మల, వీవోఏలు విజయ, సుజాత, వసంత, ఆర్.రాజేశ్వరి, బి.రాజేశ్వరి, లావణ్యా, జ్యోతి, ఐలేష్, రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్‌తో అధిక రాబడి

మొదటి పేజీ తరువాయి

ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోట నాటిన నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకు, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యజమాన్యానికి ఒక ఎకరానికి 4200 రూపాయల చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం అందజేస్తుందని అన్నారు. గరిష్టంగా ఒక రైతుకు 12.50 ఎకరాల వరకు డ్రిప్ రాయితీ వర్తిస్తుందని నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందని మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ తోటలు



సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయాలని కోరారు. జిల్లాల్లో రైతులందరికి రుణమాఫీ చేస్తామని



రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్యపడవద్దని మండలంలోని వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు రుణమాఫీ కాని వారు వివరాలు ఇచ్చినట్లయితే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులు బ్యాంకు వారికి మీరు కట్టాల్సిన రుణం చెల్లించినట్లయితే ప్రభుత్వం చేయాల్సిన రెండు లక్షలు మాఫీ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు మహేష్, ప్రమిత, మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఆయిల్ సీడ్స్ ఆఫీసర్ శ్రీకాంత్, పతంజలి ఆయిల్ ఫామ్ డిజిఎం యాదగిరి, మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, కరుణాకర్, రైతులు రవిందర్, అశోక్‌రెడ్డి, మల్యాల అశోక్, జలేందర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రతిపాదనలను పంపించాలి

మొదటి పేజీ తరువాయి

ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూములకై వెంటనే భూసేకరణ ప్రతిపాదనలను పంపించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణపై నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలో చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి అవసరమయ్యే భూముల పూర్తి వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని ఎక్కడైనా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు ఉన్నట్లయితే వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అలాగే పట్టా భూములు ఉంటే సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం అలాంటి భూములను సైతం సేకరిస్తామని లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఎక్కడ భూములు అవసరమో వాటి వివరాలన్నింటిని తక్షణమే పంపించాలని ఆదేశించారు. మిర్యాలగూడ డివిజన్‌లో నెల్లికల్ స్టేజ్-1 కు సంబంధించి 7.4 ఎకరాలకు వారంలోపు పిఎన్ జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందుకు గాను సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ల భూ సేకరణకు సోమవారం నుండి అన్ని మండలాల్లో సంయుక్త తనిఖీలు ప్రారంభించాలని ఆయన అన్నారు. డిండి కింద దేవరకొండ డివిజన్ పరిధిలో అంబాభవాని, కంబాలపల్లి, పొదిల్ల లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించిన భూ సేకరణపై ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు సరైన విధంగా ప్రణాళిక తయారు చేయాలని ఏలాంటి సమస్యలు ఉన్న ఈ నెల చివరి నాటికి అన్ని పరిష్కరించాలని భూమి లేని కారణంగా ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగకూడదని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ల పూర్తిలో ఇరిగేషన్ ఇంజనీరింగ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనులు పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత వారిపై



ఎక్కువగా ఉందని తెలిపారు. ఆర్డీవోలు భూ సేకరణకు అత్యంత ప్రాధ్యాత ఇవ్వాలని అవసరమైతే తక్షణమే క్షేత్రా స్థాయికి వెళ్లి ప్రాజెక్టుల భూ సేకరణ పను లకు హాజరుకావాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో భూ సేకరణ పనులు చూసే విభాగం సైతం లిఫ్ట్ ఇరిగేషన్ల భూ సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, ఆయా లిఫ్ట్ ఇరిగేషన్ల భూ సేకరణ సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో వివరాలను తెలియజేశారు. నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్డీవోలు తదితరులు హాజరయ్యారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, సిబ్బందికి సన్మానం

*చిట్యాల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:*

సమాజాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని అంకిరెడ్డిగూడెం పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, విశ్రాంత హెచ్‌ఎం శేపూరి నరసింహ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొన్నేళ్ళుగా విధులు నిర్వహించి వివిధ పాఠశాలలకు బదిలీ, పదోన్నతులపై వెళ్ళిన ఉపాధ్యాయులు, సిబ్బందికి శుక్రవారం సన్మానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన తెలుగు భాషోపాధ్యాయుడు పొట్టబత్తుల రామకృష్ణ, అటెండర్ జయశ్రీ, పదోన్నతులపై వెళ్ళిన హిందీ భాషోపాధ్యాయుడు బయ్యరాజు, వ్యాయామ ఉపాధ్యాయుడు శీలం, మధుసూదన్‌లను సహోపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు అనేక సాహిత్య ప్రక్రియల్లో సృజనాత్మకత రచనలు చేయించి రెక్క విప్పిన బాల్యం అనే పుస్తకానికి సంపాదకత్వం వహించి వెలువరించిన తెలుగు ఉపాధ్యాయులు రామకృష్ణ, పాఠశాల గ్రంథాలయానికి అనేక పుస్తకాలను సేకరింపచేసి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడానికి ఆయనచేసిన కృషిని ప్రశం సించారు. విద్యార్థులకు విద్య, క్రమశిక్షణ నేర్పడంతో పాటు పాఠశాల అభివృద్ధికి హిందీ ఉపాధ్యా యులు రాజు, పిఈటి మధుసూదన్ ఎంతగానో తోడ్పడ్డారని వీరి సేవలను కొనియాడారు. పదోన్నతిపై పాఠశాలకు వచ్చిన వారు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ మేడి శ్రీలత, ఉపాధ్యాయులు ఎన్. యాదయ్య, పెరుమాళ్ళ ఆనంద్, డి. సూర్యప్రకాశ్, ఎం.నీరజ, చంద్రయ్య, అనీస్, ఫాతిమా, ఎ. నర్సింహ, పెంటయ్య, మేడి హంస, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి

*నకిరేకల్ 23 (ప్రభాతవార్త*



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బంజారాహిల్స్‌లోని మంత్రు నివాస సము దాయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కలుసు కున్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు ఎమ్మె ల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపి పసునూరి దయాకర్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతోనే విజ్ఞానాభివృద్ధి

### గుండ్రాంపల్లి గ్రంథాలయాన్ని సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. రియాజ్

*చిట్యాల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:*



గ్రంథాలయాలు విజ్ఞానాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని రాష్ట్ర గ్రంథా లయ సంస్థ చైర్మన్ డా. రియాజ్ అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాం పల్లి గ్రామంలో గత కొన్నేళ్ళుగా పలువురు యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రం (గ్లిక్)ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం నిర్వహణ పుస్తకాలు వివరాలు, పాఠకుల సంఖ్యను గ్రంథా లయ వ్యవ స్థాపక అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠకుల హాజరు రికార్డులో తన పేరును నమోదు చేసి, రికార్డులను పరిశీలించారు. యువకులు స్వచ్ఛందంగా గ్రంథాలయం ఏర్పాటు చేసిన కృషి ఆదర్శమని నిర్వాహకులను అభినందించారు. గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈసంద ర్భంగా గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ ఈ గ్రంథాల యాన్ని గ్రామీణ గ్రంథాలయంగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటా యించి అభివృద్ధి చేయాలని, పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఆయనకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరక్టర్ ఏవిఎన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, గ్రంథా లయ సభ్యులు ఎల్లంకి లక్ష్మణచారి, గోపగోని శ్రీనివాస్, జి. అంజయ్య, అంతటి శివలింగం, అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరు శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రుచిరారెడ్డి, స్వప్న రెడ్డిలు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం వాసాల మర్రి గ్రామంలో ఆరోగ్య



శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ వ్యాధి ప్రవల్తున్న నేపథ్యంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తుల వద్ద నుండి పూర్తిగా పెద్ద ఎత్తున స్పందన లభించిందనిక అన్నారు. జరాలు ఉన్న వారి నుండి రక్త నమూనాలు సేకరించారు. ముందు జాగ్రత్తగా ఊరంతా ఆయిల్ బాల్స్ దోమల నివారణ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ బిస్మిల్లాబి, ఎంపీహెచ్‌ఏ జానీ పాషా, ఆశ వర్కర్లు పలుగుల హంస వేణి, పలుగుల విమల, కవిత, అంగన్వాడీ టీచర్లు భాగ్య, సరిత, కారోబార్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.